**విలేకరులు కావలెను**

'వజ్రభారతి' తెలుగు దినపత్రిక లో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో అన్ని జిల్లాలకు, మండలాలకు నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మండల విలేకరులు కావలెను.

**98498 39560**



Cell : 98498 39560

RNI.No : APTEL/2021/80994


Dare to Write... Dare to fight


# వజ్రభారతి


vajrabharathi@gmail.com

ఎడిటర్ : పమ్మి ఏడుకొండలు


సామాజిక, రాజకీయ జాతీయ తెలుగు దినపత్రిక



సంపుటి : 5 సంచిక : 130 ఎడిటర్ : పి.ఏడుకొండలు వెల : 2 రూపాయిలు తేదీ: శనివారం 9-5-2026 పేజీలు : 8 E-mail:vajrabharathi@gmail.com


## బెంగాల్ తొలి బీజేపీ సీఎంగా సువేందు అధికారి..



- రేపే ప్రమాణస్వీకారం
- పశ్చిమ బెంగాల్ బీజేపీ శాసనసభాపక్ష నేతగా సువేందు అధికారి ఎన్నికయ్యారు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా కోల్‌కతాలో అధికారికంగా ప్రకటించారు
- భవానీపూర్‌లో మమతా బెనర్జీపై గెలిచిన సువేందుకే సీఎం పీఠం
- రేపు కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రమాణస్వీకారం
- ప్రధాని మోదీ హాజరుకానున్నట్లు సమాచారం

2లో

## పుదుచ్చేరిలో... ఐదోసారి సీఎం అవుతున్న రంగస్వామి

పుదుచ్చేరిలో ఎన్డీయే కూటమి ఘన విజయం

5 స్థానాలకు పరిమితం అయిన డీఎంకే

12 చోట్ల విజయం సాధించి అతిపెద్ద పార్టీగా అవతరించిన రంగస్వామి పార్టీ

పుదుచ్చేరి సీఎం రంగస్వామి చరిత్రపుట్లోలకి ఎక్కబోతున్నారు. కేంద్రపాలిత ప్రాంతమైన



## హైదరాబాద్‌లో ప్రధాని మోదీ పర్యటన..

### ఆ ప్రాంతాల్లో డ్రోన్లు ఎగురవేయవద్దు!

ఎల్లుండి హైదరాబాద్‌కు రానున్న ప్రధాని మోదీ

బేగంపేట, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఆంక్షలు

రేపు అర్ధరాత్రి నుంచి 24 గంటల పాటు అమల్లో ఆంక్షలు

డ్రోన్లు, పారా గ్లైడర్లను ఎగురవేయడం నిషేధం



ఎల్లుండి (మే 10) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో పర్యటించనున్నారు. రాష్ట్రంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్

2లో

## ప్రతిష్టంభనలో విజయ్ ప్రమాణ స్వీకారం

### మద్దతు ప్రకటించినా అధికారికంగా లేఖ ఇవ్వని వీసీకే



నాలుగు డిమాండ్లకు అంగీకరించాలని పట్టు

నేడు తుది నిర్ణయం తీసుకొనే అవకాశం

విజయ్‌కి గవర్నర్ నుంచి ఇంకా అందని ఆహ్వానం

వీసీకే మద్దతు ఇస్తే నేడే దళపతి ప్రమాణ స్వీకారం

బయటి నుంచే మద్దతు ఇస్తామన్న సీపీఐ, సీపీఎం


బెంగళూరుకు చేరిన నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

చెన్నై: తమిళనాడు రాజకీయాల్లో శుక్రవారం మధ్యాహ్నం నుంచి నరాలు తెగే ట్విస్టులు చోటు చేసుకున్నాయి. జోసెఫ్ విజయ్ అనే నేను.. అంటూ శనివారం ప్రమాణ స్వీకారానికి

2లో

## గంటల్లోనే ఫైళ్లు క్లియర్ కావాలి..

### 90 రోజుల్లో అందుబాటులోకి సింగిల్ డ్యాష్‌బోర్డు: సీఎం చంద్రబాబు



ఫైళ్ల క్లియరెన్స్‌పై కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు సమీక్ష

24 గంటల్లోగా ఈ-ఫైళ్లు క్లియర్ చేయాలని అధికారులకు ఆదేశం

డిసెంబరు నాటికి అన్ని ప్రభుత్వ సేవలు వాట్సప్‌లో అందించాలని లక్ష్యం

అన్ని శాఖల సమాచారంతో 90 రోజుల్లో సమీకృత డ్యాష్‌బోర్డు

అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచన

ప్రభుత్వ పాలనలో వేగం, పారదర్శకత పెంచడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. అమరావతి సచివాలయంలో రెండో రోజు కొనసాగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆయన ఫైళ్ల క్లియరెన్స్, టెక్నాలజీ వినియోగంపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత వేగంగా అందాలంటే ఫైళ్ల క్లియరెన్స్‌లో జాప్యం

## రిటైర్డ్ ఐపీఎస్ అధికారి భార్య దారుణహత్య

జూబ్లీహిల్స్‌లో నగలు, నగదు కోసం నేపాలీ గ్యాంగ్ ఘాతుకం

ఇంట్లో పనిమనిషి సహకారంతో దోపిడీ



బంజారాహిల్స్ (హైదరాబాద్): బంగారు నగలు, నగదు కోసం నేపాలీ గ్యాంగ్ ఘాతుకానికి పాల్పడింది. హైదరాబాద్‌లో రిటైర్డ్ ఐపీఎస్ అధికారి భార్య నోట్లో గుడ్డలు

8లో

## లక్ష్యం.. 2 లక్షలు

పరేడ్ గ్రౌండ్స్ మార్గంలో ఏర్పాటు చేసిన బీజేపీ ఫ్లెక్సీలు

భారీ జనసమీకరణకు బీజేపీ కసరత్తు..

రాష్ట్రం నలుమూలల నుంచి పార్టీ కార్యకర్తలతోపాటు ప్రజలను ప్రధాని మోదీ సభకు రప్పించేందుకు ఏర్పాట్లు

ఎక్కడికక్కడ జిల్లాల వారీగా ముఖ్య నేతలు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు ఇన్‌చార్జ్ బాధ్యతలు


రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు ఈటల, డీకే అరుణల నిత్య పర్యవేక్షణ

## కొడంగల్ బాలాజీ ఆలయ పునర్నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన సీఎం

కొడంగల్ ప్రతిష్ఠను మరింత పెంచుతుంది: రేవంత్ రెడ్డి

అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా గ్రూపులు పక్కన పెట్టాలన్న సీఎం

కొడంగల్‌ను రాష్ట్రానికే కాకుండా దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్న రేవంత్ రెడ్డి



వెంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం కొడంగల్ ప్రతిష్ఠను మరింత పెంచుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కర్ణాటకలోని భక్తులకు కూడా ఈ ఆలయం మరింత చేరువగా ఉంటుందని అన్నారు. కొడంగల్‌లో శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వరస్వామి (కొడంగల్ బాలాజీ) ఆలయ పునర్నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా యాగంలో

2లో



## ఏపీ ఈసెట్ ఫలితాలను విడుదల

మొత్తం 91.72 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత

ఫలితాలను 'ఎక్స్' వేదికగా ప్రకటించిన మంత్రి నారా లోకేశ్

అధికారిక వెబ్‌సైట్‌తో పాటు వాట్సాప్‌లోనూ ర్యాంకు కార్డుల వెల్లడి

బీటెక్ సెకండియర్‌లోకి లేటరల్ ఎంట్రీ కోసం ఈ పరీక్ష

ఆంధ్రప్రదేశ్‌లో ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీ ఈసెట్-2026) ఫలితాలు విడుదలయ్యాయి.

2లో

## సికింద్రాబాద్‌లో దారుణం..

ప్రేమ వ్యవహారంలో ఇంజినీరింగ్ విద్యార్థి హత్య

యువతి బంధువుల దాడిలో ఇంజినీరింగ్ విద్యార్థి మృతి

హెచ్చరించినా వినలేదనే కక్షతో యువతి బంధువుల దాడి

యువకుడి మృతదేహంతో యువతి ఇంటి ముందు కుటుంబ సభ్యుల ఆందోళన

సికింద్రాబాద్‌లో ఉద్రిక్తత

## బెంగాల్ తొలి బీజేపీ సీఎంగా సువేందు అధికారి..

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కొత్త శకం ప్రారంభమైంది. రాష్ట్ర బీజేపీ శాసనసభాపక్ష నేతగా సువేందు అధికారి ఎన్నికయ్యారు. కోల్‌కతాలో శుక్రవారం జరిగిన బీజేపీ నూతన ఎమ్మెల్యేల సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర పరిశీలకుడిగా హాజరైన కేంద్ర హోంమంత్రి అమిత్ షా... బెంగాల్ బీజేపీ శాసనసభాపక్ష నేతగా సువేందు అధికారి పేరును అధికారికంగా ప్రకటించారు. ఈ క్రమంలో బెంగాల్ తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా సువేందు రేపు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చారిత్రాత్మక విజయం సాధించి, 15 ఏళ్ల తృణమూల్ కాంగ్రెస్ పాలనకు తెరదించిన విషయం తెలిసిందే. మొత్తం 294 స్థానాలకు గాను 207 సీట్లు గెలుచుకొని బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది. ఈ నేపథ్యంలో శాసనసభాపక్ష నేత ఎన్నిక కోసం కోల్‌కతాలోని బిశ్వ బంగ్లా కన్వెన్షన్ సెంటర్‌లో ఎమ్మెల్యేలు సమావేశమయ్యారు. ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ సహ పరిశీలకునిగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో సువేందు అధికారి నందిగ్రామ్‌తో పాటు భవానీపూర్ స్థానం నుంచి కూడా గెలుపొందారు. ముఖ్యంగా భవానీపూర్‌లో తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీపై 15 వేలకు పైగా ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించడం ఆయనకు కలిసొచ్చింది. మే 9న కోల్‌కతాలోని ప్రసిద్ధ బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో సువేందు అధికారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యే అవకాశం ఉంది. సువేందు అధికారి ఎన్నికతో రాష్ట్రంలో బీజేపీ నేతలు, కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు.

## పుదుచ్చేరిలో... ఐదోసారి సీఎం అవుతున్న రంగస్వామి

పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘనవిజయం సాధించడంతో, రంగస్వామి ఐదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టేందుకు రంగం సిద్ధమైంది. మొత్తం 30 స్థానాలున్న అసెంబ్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు 16 స్థానాలు అవసరం కాగా, ఎన్డీయే కూటమి 18 స్థానాలను (ఏఐఎన్ఆర్సీ-12, బీజేపీ-4, స్వతంత్రులు-2) కైవసం చేసుకుని స్పష్టమైన మెజారిటీని దక్కించుకుంది. రంగస్వామి నేతృత్వంలోని ఏఐఎన్ఆర్సీ 16 స్థానాల్లో పోటీ చేసి 12 చోట్ల విజయం సాధించి అతిపెద్ద పార్టీగా అవతరించింది. డీఎంకే 5, కాంగ్రెస్ ఒక్క స్థానానికి పరిమితం అయ్యాయి.పుదుచ్చేరి రాజకీయాల్లో అత్యంత సామాన్యుడిగా, మృదుభాషిగా పేరున్న రంగస్వామిని ఎమ్మెల్యేలందరూ తమ శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో, త్వరలోనే ఆయన ఐదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ విజయం రంగస్వామి వ్యక్తిగత ఇమేజ్‌కు నిదర్శనం మాత్రమే కాకుండా, పుదుచ్చేరిలో ఎన్డీయే పట్టును మరింత బలోపేతం చేసింది.

## హైదరాబాద్‌లో ప్రధాని మోదీ పర్యటన..

మైదానంలో జరగనున్న బహిరంగ సభలో పాల్గొంటారు. మోదీ పర్యటన నేపథ్యంలో పోలీసులు హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో ఆంక్షలు విధించారు.బేగంపేట, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో రేపు అర్ధరాత్రి 12 గంటల నుంచి 24 గంటల పాటు డ్రోన్‌లు, పారాగ్లైడర్‌లు, రిమోట్ కంట్రోల్ మైక్రో లైట్ విమానాలు ఎగురవేయడాన్ని నిషేధించారు. ఈ మేరకు మల్కాజ్‌గిరి పోలీసులు 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో పౌరులు ఆంక్షలను పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు.

## సికింద్రాబాద్‌లో దారుణం..



సికింద్రాబాద్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. ప్రేమ వ్యవహారం కారణంగా ఓ ఇంజినీరింగ్ విద్యార్థిని అత్యంత కిరాతకంగా హత్య చేశారు. హెచ్చరించినా తమ కుమార్తెతో లవ్ అఫైర్ కొనసాగిస్తున్నాడనే కోపంతో యువతి బంధువులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి ఈ హత్య జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జవహర్‌నగర్‌కు చెందిన యువన్ (23) ఒక ప్రైవేట్ కాలేజీలో ఇంజినీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. అతనికి, సీతాఫల్‌మండికి చెందిన ఓ యువతికి నాలుగేళ్లుగా ప్రేమ వ్యవహారం ఉంది. ఈ విషయం తెలిసిన యువతి కుటుంబ సభ్యులు గతంలో యువన్‌ను హెచ్చరించారు. అయినప్పటికీ యువతి ఇంటికి సమీపంలోనే తన స్నేహితుడి ఇంట్లో ఉంటూ అతను ప్రేమ వ్యవహారం కొనసాగించాడు. ఈ క్రమంలో, యువన్ గురువారం రాత్రి యువతిని కలవడానికి ఆ ప్రాంతానికి వచ్చాడు. స్నేహితులతో కలిసి మొబైల్ ఫోన్‌లో క్రికెట్ మ్యాచ్ చూస్తుండగా యువతి బంధువులు అక్కడికి వచ్చి కత్తులతో దాడి చేశారు. సుమారు 17 సార్లు పొడవడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే గాంధీ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనతో సీతాఫల్‌మండిలో ఉద్రిక్తత నెలకొంది. శుక్రవారం యువన్ మృతదేహంతో అతని కుటుంబ సభ్యులు యువతి ఇంటి ముందు ఆందోళనకు దిగారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, పరారీలో ఉన్న మరికొందరి కోసం గాలిస్తున్నారు. ఈ హత్యపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తెలంగాణలో శాంతిభద్రతలు క్షీణించాయని, వరుసగా జరుగుతున్న ఘోరమైన నేరాలే ఇందుకు నిదర్శనమని అన్నారు. పోలీసు యంత్రాంగం బీఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు పెట్టడంపై దృష్టి సారించడం వల్లే శాంతిభద్రతలు అదుపు తప్పుతున్నాయని ఆయన ఆరోపించారు.

# ప్రతిష్టంభనలో విజయ్ ప్రమాణ స్వీకారం

(మొదటి పేజీ తరువాయి)

విజయ్ సిద్ధమయ్యారన్న సంకేతాలు టీవీకే వర్గాల్లో జోష్‌ను నింపి సంబరాల్లో ముంచెత్తాయి. అదే సమయంలో మద్దతు ఇచ్చామని చెప్పి, తర్వాత యూ టర్న్ తీసుకున్న ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్(ఐయూఎంఎల్), విడుదలై చిరుతైగళ్ కట్చి(వీసీకే) రూపంలో దళపతి విజయ్‌కు పెద్ద షాక్ తప్పలేదు. సీపీఎం, సీపీఐలు బయటి నుంచి మద్దతు ఇస్తూ అధికారికంగా లేఖలు ఇవ్వగా, ఐయూఎంఎల్, వీసీకే మాత్రం ఇంకా లేఖలు ఇవ్వకపోవడం చర్చనీయాంశంగా మారింది. తెరవెనుక బేరసారాల కోసమే మద్దతు విషయంలో వీసీకే తన అభిప్రాయం మార్చుకున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం కాగా, అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ పార్టీ 108 మంది ఎమ్మెల్యేలను(విజయ్ రెండు చోట్ల నెగ్గారు) గెల్చుకున్న సంగతి తెలిసిందే. మరో 10 మంది మద్దతు సంపాదించాల్సి ఉండగా, విజయ్ పార్టీకి అండగా నిలుస్తామని సీపీఐ(2), సీపీఎం(2), కాంగ్రెస్(5) ప్రకటించాయి. మొదట వీసీకే(2) నుంచి సానుకూల స్పందన రావడంతో మొత్తం బలం 118కి చేరింది. దాంతో ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్ సిద్ధమయ్యారు. శుక్రవారం రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను కలిశారు. తమకు ప్రస్తుతం 116 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని, మరో ఇద్దరు ఎమ్మెల్యేల మద్దతు లేఖలను పంపిస్తామని తెలియజేశారు. దాంతో సీఎంగా ప్రమాణ స్వీకారం చేయాలంటూ విజయ్‌ని గవర్నర్ ఆహ్వానించినట్లు వార్తలు వచ్చాయి. అయితే, విజయ్‌కి మద్దతు విషయంలో వీసీకే శుక్రవారం అర్ధరాత్రి దాకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. మద్దతు లేఖ ఇవ్వలేదు. ఆ పార్టీ శనివారం తన తుది నిర్ణయాన్ని వెల్లడించనున్నట్లు సమాచారం. ఒకవేళ విజయ్‌కి మద్దతుగా ప్రకటన చేస్తే శనివారమే ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది. గవర్నర్‌తో భేటీ తర్వాత విజయ్ చెన్నైలో సీపీఎం, సీపీఐ కార్యాలయాలకు వెళ్లారు. ఆయా పార్టీల నేతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. వామపక్షాల ఆఫీసులను విజయ్ సందర్శించడం ఇదే మొదటిసారి. కాంగ్రెస్‌కు ఐదుగురు ఎమ్మెల్యేలు ఉండగా, వారిలో నలుగురు శుక్రవారం రాత్రి బెంగళూరుకు చేరుకోవడం గమనార్హం. నూతన ప్రభుత్వంలో తమకు తప్పనిసరిగా భాగస్వామ్యం కావాలని వీసీకే సీనియర్ నేత వన్నియరసు పట్టుబట్టారు. ఆ పార్టీ నాలుగు డిమాండ్లు పెట్టినట్లు సమాచారం. ఉప ముఖ్యమంత్రి పదవితోపాటు ఒక కేబినెట్ మంత్రిపదవి ఇవ్వాలని, ఎస్సీల సంక్షేమం కోసం చట్టం తీసుకురావాలని, రెండు చోట్ల గెల్చిన విజయ్ ఒకచోట రాజీనామా చేసిన పక్షంలో అక్కడి నుంచి వీసీకే అధినేత తిరుమావళవన్ పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని తేల్చిచెప్పినట్లుగా తెలుస్తోంది. అయితే, ఏదైనా కీలక శాఖ ఇచ్చేందుకు టీవీకే నాయకత్వం సుముఖంగా ఉన్నట్లు సమాచారం. వీసీకే అధినేత తిరుమావళవన్ డీఎంకే అధ్యక్షుడు స్టాలిన్‌తో భేటీ నిమిత్తం ఆయన నివాసానికి వెళ్లడంతో కొత్త చర్చను తెరమీదకు వచ్చింది. మరోవైపు విజయ్ పార్టీకి బయటి నుంచే మద్దతు ఇస్తామని, ప్రభుత్వంలో చేరే ఉద్దేశం లేదని సీపీఎం, సీపీఐ ప్రకటించాయి. డీఎంకేతో ప్రయాణం కొనసాగిస్తామని వెల్లడించాయి. బీజేపీ దొడ్డిదారిన తమిళనాడులోకి అడుగుపెట్టకుండా నిరోధించడానికే టీవీకేకు బేషరతుగా మద్దతు ఇస్తున్నట్లు కమ్యూనిస్ట్ నేతలు స్పష్టంచేశారు. పది రోజుల్లోగా కొత్త ప్రభుత్వం ఏర్పాటు కాకపోతే రాష్ట్రపతి పాలన అమల్లోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఇదిలా ఉండగా, ఐయూఎంఎల్ మద్దతును సైతం కూడగట్టేందుకు టీవీకే నేతలు ప్రయత్నించగా సానుకూల ఫలితం రాలేదు. తాము మొదటి నుంచీ డీఎంకేతోనే ఉన్నామని, వారితో చర్చించకుండా ఎలాంటి నిర్ణయం తీసుకోలేమని ఐయూఎంఎల్ తేల్చిచెప్పింది. ఎన్‌డీఏ కూటమిలో భాగస్వామి అయిన అమ్మ మక్కల్ మున్నేట్ర కళగం ప్రధాన కార్యదర్శి దినకరన్ గవర్నర్ ఆర్లేకర్‌ను శుక్రవారం రాత్రి తొమ్మిదిన్నర గంటల సమయంలో కలవడం కొత్త చర్చకు దారితీసింది.

## కొడంగల్ బాలాజీ ఆలయ పునర్నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన సీఎం

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు.ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా కొడంగల్ బాలాజీ ఆలయ పునర్నిర్మాణంతో పాటు కొడంగల్‌లో 430 పడకల ఆసుపత్రి నిర్మాణం, దౌలతాబాద్ శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం, కోస్గి శ్రీ వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా గ్రూపులు పక్కనపెట్టి అందరం కలిసికట్టుగా పనిచేస్తే కొడంగల్ శాసనసభ నియోజకవర్గాన్ని రాష్ట్రానికే కాకుండా దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దగలుగుతామని అన్నారు.ప్రతి గ్రామంలో చిన్న సమస్యలు, బేధాభిప్రాయాలు ఉంటాయని, అవన్నీ పక్కన పెట్టి అందరూ కలిసి కట్టుగా ఉండాలని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ పేదల తిరుపతిగా ఈ దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని చాలామంది నాయకులు కలలు కన్నారని అన్నారు. కానీ వివిధ కారణాల చేత పలుమార్లు వాయిదాపడుతూ వచ్చిందని వ్యాఖ్యానించారు .నియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేసుకోవాలన్న సంకల్పంతో తలపెట్టిన పనులు 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆనాడు చదువుకోవడానికి కొడంగల్ వాసులు ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు అందరూ కొడంగల్ వచ్చేలా అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా సర్పంచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు చురుగ్గా పనిచేయాలని అన్నారు. కృష్ణా-వికారాబాద్ రైల్వే లైన్‌కు కూడా సూత్రప్రాయంగా అనుమతులు తెచ్చుకున్నామని అన్నారు. ఇక్కడ అపారమైన సున్నపురాయి ఉందని తెలిపారు. టేకులగోడు ప్రాంతంలో పెద్ద ఎత్తున సిమెంట్ పరిశ్రమకు అన్ని అనుమతులు ఇచ్చామని అన్నారు. రాబోయే ఆరేళ్లలో సిమెంట్ పరిశ్రమ నిర్మాణం జరిగితే స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు. పెద్ద ఇండస్ట్రియల్ పార్కును లగచర్ల దగ్గర నిర్మిస్తున్నట్లు చెప్పారు. కోస్గి నుంచి నేరుగా అంతర్జాతీయ విమానాశ్రయం వరకు 300 అడుగుల రోడ్డు వేస్తున్నట్లు చెప్పారు.

## గంటల్లోనే ఫైళ్లు క్లియర్ కావాలి..

(మొదటి పేజీ తరువాయి)

ఉండకూడదని, ప్రతి ఫైల్‌ను 24 గంటల్లోపు పరిష్కరించేలా మంత్రులు, అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఈ-ఫైళ్ల క్లియరెన్స్ సమయం రోజుల నుంచి గంటలకు తగ్గడంపై ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. గత మూడు నెలలతో పోలిస్తే ఫైళ్ల క్లియరెన్స్ సమయం సగటున 10 రోజుల నుంచి రెండు రోజులకు తగ్గిందని ఐటీ కార్యదర్శి వివరించారు. ఈ విషయంలో వేగంగా పనిచేస్తున్న మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలు, కార్యదర్శులను సీఎం అభినందించారు. పెద్దమొత్తంలో ఫైళ్లు వచ్చినా సరాసరి 10 గంటల వ్యవధిలోనే పరిష్కరించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌ను ప్రత్యేకంగా ప్రశంసించారు. అయితే, ఫైళ్ల క్లియరెన్స్‌లో వెనుకబడిన కొందరు కలెక్టర్లు, ఎస్పీలు, జాయింట్ కలెక్టర్లు తమ పనితీరును మెరుగుపరుచుకుని, వేగం పెంచాలని సూచించారు. ఇకపై మండల స్థాయి వరకు మాన్యువల్ ఫైళ్లు లేకుండా, కేవలం ఈ-ఫైల్స్ మాత్రమే జనరేట్ చేయాలని ఆదేశించారు.

**టెక్నాలజీతో సులభతర పాలన**

ప్రభుత్వ పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు టెక్నాలజీని విస్తృతంగా వినియోగించాలని సీఎం సూచించారు. ఇప్పటికే 'మనమిత్ర' ద్వారా 29 లక్షల మందికి వాట్సప్ గవర్నెన్స్‌పై శిక్షణ ఇచ్చామని, 90 శాతం సేవలు వాట్సప్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ ఏడాది డిసెంబరు నాటికి అన్ని ప్రభుత్వ సేవలను వాట్సప్‌లో అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆన్‌లైన్ సేవల ద్వారా అవినీతి, దుర్వినియోగాన్ని అరికట్టవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

**ఒకే వేదికపై ప్రభుత్వ సమాచారం**

ప్రభుత్వంలోని వివిధ శాఖలకు వేర్వేరు వెబ్‌సైట్లు, డ్యాష్‌బోర్డులు ఉండటం వల్ల సమన్వయం కష్టమవుతోందని, అన్ని శాఖల డేటాను ఇంటిగ్రేట్ చేసి 'డేటా లేక్' కిందకు తీసుకురావాలని సీఎం ఐటీ శాఖకు సూచించారు. దీనిపై స్పందించిన ఐటీ శాఖ మంత్రి లోకేశ్, అన్ని శాఖల పనితీరును తెలిపే కీలక సూచికలతో (ఖ్రా×ం) ఒకే డ్యాష్‌బోర్డును 90 రోజుల్లో అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. దీనివల్ల రోజువారీ లక్ష్యాలను పర్యవేక్షిస్తూ త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవడం సులభమవుతుందని వివరించారు.

**వివిధ అంశాలపై కీలక ఆదేశాలు**

ఈ సమావేశంలో పలు ఇతర అంశాలపై కూడా సీఎం ఆదేశాలు జారీ చేశారు. తుపానులు, పిడుగుల వంటి ప్రకృతి వైపరీత్యాల హెచ్చరికలను నేరుగా ప్రజల మొబైళ్లకే పంపాలని, తీరప్రాంత జిల్లాల కలెక్టర్లు సీవీడ్ సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. పట్టణాభివృద్ధి సంస్థలు (యూడీఏ), మున్సిపాలిటీలు, సెమీ అర్బన్ ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని, వాటిని నివారించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు.

## లక్ష్యం.. 2 లక్షలు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న ప్రధాని మోదీ బహిరంగ సభను రాష్ట్ర బీజేపీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. భారీ జనసమీకరణతో మోదీ సభ విజయవంతానికి కసరత్తు చేస్తోంది. గతంలో ఎన్నడూ చేయని విధంగా ముందస్తు సన్నాహాలు, ఏర్పాట్లలో పార్టీ ముఖ్య నేతలు నిమగ్నమయ్యారు. ఆదివారం పరేడ్ గ్రౌండ్స్ మోదీ సభ కోసం అన్ని జిల్లాలకు చెందిన ముఖ్య నేతలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను, జిల్లా స్థాయి నాయకులను ఇన్‌చార్జ్‌లుగా (ఒక్కో జిల్లాకు పార్టీ నుంచి ఒకరు, ప్రజాప్రతినిధి ఒకరు) నియమించారు. ఏ జిల్లాకు ఆ జిల్లా నుంచి పార్టీ కేడర్, ప్రజలను తీసుకొచ్చేలా ఏర్పాట్లు చేశారు. గతంలో హైదరాబాద్/సికింద్రాబాద్‌లలో మోదీ, అమిత్ షా, జేపీ నడ్డాల సభ నిర్వహిస్తే చుట్టుపక్కల కొన్ని జిల్లాల నుంచే సమీకరణకు పరిమితమయ్యేవారు. అందుకు పూర్తి భిన్నంగా రాష్ట్ర పార్టీ యావత్ యంత్రాంగం ఇందులో నిమగ్నమైంది. జనసమీకరణకు సంబంధించి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు మొదలుకొని కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్, ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, కె.లక్ష్మణ్, ఎం.రఘునందన్‌రావు, అర్వింద్ ధర్మపురి, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పాయల్‌శంకర్, పైడి రాకేశ్‌రెడ్డి,, ఎమ్మెల్సీలు ఏవీఎన్‌రెడ్డి, చిన్నమైల్ అంజిరెడ్డి, మల్క కొమురయ్య పర్యవేక్షిస్తున్నారు. శుక్రవారం పరేడ్ గ్రౌండ్స్‌ను సందర్శించిన రాంచందర్‌రావు అక్కడ సాగుతున్న సన్నాహాలు, ఏర్పాట్లను పరిశీలించారు. దాదాపు 2 లక్షల మందితో భారీ జనసమీకరణ చేస్తున్నట్టు వెల్లడించారు.

## ఏపీ ఈసెట్ ఫలితాలను విడుదల

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శుక్రవారం ఈ ఫలితాలను 'ఎక్స్' వేదికగా అధికారికంగా ప్రకటించారు. ఈ పరీక్షలో మొత్తం 91.72 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు ఆయన వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ 23న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షకు మొత్తం 32,434 మంది విద్యార్థులు హాజరు కాగా, వారిలో 29,750 మంది అర్హత సాధించారు. ఈసెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులందరికీ మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. పాలిటెక్నిక్, డిప్లొమా కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు నేరుగా బీటెక్, బీఈ కోర్సుల ద్వితీయ సంవత్సరంలో చేరేందుకు (లేటరల్ ఎంట్రీ) ఈసెట్ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తారు. దీని ద్వారా విద్యార్థులు ఒక విద్యా సంవత్సరాన్ని ఆదా చేసుకునే అవకాశం కలుగుతుంది. ఈసెట్‌లో సాధించిన ర్యాంకు ఆధారంగా రాష్ట్రంలోని వివిధ ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశాల ప్రక్రియ జరుగుతుంది.ఫలితాలు, ర్యాంకు కార్డులను విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ ఎచ్ం.ఖజూంఎఛ్ట్రవ.ఖజూ.స్త్రశీజ.ఱఅ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీంతో పాటు, విద్యార్థులకు మరింత సౌలభ్యంగా ఉండేందుకు ప్రభుత్వం ఈసారి వాట్సాప్ సేవలను కూడా అందుబాటులోకి తెచ్చింది. తమ ఫోన్‌లోని వాట్సాప్ నుంచి 9552300009 నంబర్‌కు సందేశం పంపి కూడా ర్యాంకు కార్డును సులభంగా పొందవచ్చు. ఫలితాల విడుదల ప్రక్రియ పూర్తవడంతో, త్వరలోనే అడ్మిషన్ల కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలి విడుదల చేయనుంది. విద్యార్థులు తదుపరి ప్రకటనల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను గమనిస్తూ ఉండాలని అధికారులు సూచించారు.



## తొండంగి మండల ఎస్ఈజడ్ రైతులకు యనమల దివ్య తీపి కబురు


### ఫలించిన ఎమ్మెల్యే కృషి ఫలితం

### ఎకరానికి 18 లక్షలు పరిహారం

### 1148 మంది రైతాంగానికి ఆర్థిక లబ్ధి.

**కోటనందూరు,మే 08, వజ్రభారతి:** ప్రభుత్వ విఫ్ యనమల దివ్య మాట నిలుపుకున్నారు. కెఎస్ఈజడ్ పరిధిలో మిగిలి ఉన్న 890 ఎకరాలకు రైతులు కోరుకున్నట్టుగా పరిహారం చెల్లింపు జరిపిస్తామని మీ ఇంటికి మీ దివ్య పర్యటనలో ఎమ్మెల్యే యనమల దివ్య మాటిచ్చారు. లోగడ కెఎస్ఈజడ్ అరబిందో ,దివీస్,పోర్టుల నిర్మాణం కోసం జరిగిన భూసేకరణకు సంబందించి రైతులకు ఎకరానికి 9 లక్షలు చొప్పున ప్రభుత్వం చెల్లించింది.అయితే ఈపరిహారం నకు సమ్మతించని కొంతమంది. పరిహారాన్ని తిరస్కరించారు. దీంతో భూసేకరణలో సుమారు 890 ఎకరాల భూమి పెండింగ్ లో ఉంది.ఎన్నికలకు ముందు ఈభూముల రైతులకు తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన యనమల దివ్య ఎమ్మెల్యే హోదాలో ఆదిశగా చర్యలు చేపట్టారు.ఈవ్యవహారాన్ని సీఎంచంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళిన యనమల దివ్య పట్టువీడకుండా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చారు .ఎమ్మెల్యే యనమల దివ్య అభ్యర్ధనను సమ్మతించిన ప్రభుత్వం నష్టపరిహారం పెంపునకు సమ్మతించింది.ఎకరానికి 18 లక్షలు చెల్లింపునకు ప్రభుత్వం ఉత్తర్వులు విడుచేసిందని ఎమ్మెల్యే యనమల దివ్య తెలిపారు.తుని నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కు అలుపెరగని కృషి చేస్తున్న ఎమ్మెల్యే తాజాగా కెఎస్ఈజడ్ బాధిత రైతాంగానికి తీపి కబురు అందించారు.ఎమ్మెల్యే కృషి ఫలితంగా 890 ఎకరాలకు సంబంధించి 1143 మంది రైతులు ఆర్ధిక ప్రయోజనం ప్రధాన సమస్యలన్నింటికీ పరిష్కారం చూపిస్తున్న యనమల దివ్యపై ప్రశంసల వర్షం కురుస్తుంది. గత కొద్ది రోజులుగా నలుగుతున్న ఎస్ఈజడ్ భూముల పరిహారం సమస్యకు పరిష్కారం లబించడంపై రైతాంగంలో హర్షాతిరేకాలు వ్యక్తమైయ్యాయి.ఎకరానికి 18 లక్షలు చొప్పున పరిహారం రాబట్టిన మెడమ్ యనమల దివ్యకు రైతాంగం కృతజ్ఞతలు తెలియజేశారు.

## మన్యం వీరుడా... క్షమించు





**కోటనందూరు, మే 08, వజ్రభారతి:** మే 7వ తేదీ గురువారం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతిని ప్రతీ చోట గొప్పగా జరుకొని ఆయనకు నివాళులర్పించారు. కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం కేంద్రం అయిన కోటనందూరు తహసీల్దార్ కార్యాలయం(ప్రభుత్వ ఆసుపత్రి వెనుక) ఎదురుగా మరియు కోటనందూరు జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు మాత్రం కనీసం ఒక్క పూల దండ కూడా వేసి నివాళులు అర్పించిన జాడ కనిపించడం లేదు .నిత్యం అధికారులు ప్రజలు, నడయాడే ప్రాంతంలో కళ్ళకెదురుగా కనిపించే విగ్రహాలను పట్టించుకోకపోవడం స్వతంత్ర పోరాట యోధుల పట్ల భక్తి భావం లేకపోగా నిర్లక్ష్యంగా వదిలేయడం సమంజసం కాదని పలువురు విమర్శిస్తున్నారు.

# 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారిని సత్కరించిన అల్లూరి సీతారామరాజు కమిటీ

## సంపూర్ణ ఆరోగ్యం ద్వారానే సర్వతోముఖాభివృద్ధి సాధ్యం





**కోటనందూరు, మే 08, వజ్రభారతి:** తల్లిదండ్రులు తమ ఆహారపు అలవాట్లు మార్చుకుని పిల్లలను సంపూర్ణ ఆరోగ్యవంతులు గా తీర్చి దిద్దినప్పుడే వారు చదువులో ఉన్నత శిఖరాలకు ఎదగగలుగుతారు అని పలువురు వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. కాకినాడ జిల్లా, కోటనందూరు మండల కేంద్రంలో శ్రీ అల్లూరి సీతారామరాజు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందన సభ కార్యక్రమం ఘనముగా జరిగింది. అల్లూరి సీతారామరాజు 102వ వర్ధంతిని పురస్కరించుకొని జరిగిన ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథులు గా హాజరయిన ప్రకృతి వ్యవసాయ

ప్రభుత్వ సలహాదారు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత పచ్చారి దేవుళ్ళు మాట్లాడుతూ విద్యార్దులు తల్లి దండ్రులు చదువుతో పాటు తమ పిల్లల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. సహజ సిద్ధంగా పండించిన పంటలు ద్వారా సేకరించిన దినుసులు మాత్రమే ఆహారంగా తీసుకోవాలని సూచించారు. మిగిలిన వ్యక్తలు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం సరైన నిర్ణయం తీసుకొని విద్యను కొనసాగించి తల్లిదండ్రులకు సమాజానికి ఉపయోగకరం ఉండాలని దేశానికి దిశా నిర్దేశం చేసేవారిగా తయారవ్వాలని అభిప్రాయపడ్డారు. ప్రముఖ టీవీ, సినీ ప్రముఖులు హీరో కార్తికేయ, మహర్షి రమణ, అల్లూరి సీతారామరాజు మనుమడు శ్రీరామరాజు, ఉపాధ్యాయ బృందం వి రమణమ్మ, దాడి కొండబాబు, వి రామలింగం, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ తాజుద్దీన్ బాబా, లు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సత్కరించి జ్ఞాపికలు, మెడల్స్, ప్రశంసా పత్రాలు అందచేశారు.అల్లూరి సీతారామరాజు సేవా కమిటీ సభ్యులు లక్కాకుల బాబ్జీ, వరహాలబాబు, సత్తిబాబు, జయ ప్రకాష్ లు ఇతర సభ్యులు అతిథులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందచేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు దాడి గోవిందరావు, చల్లాస్ డిజైన్స్ అధినేత మంగ రాజు, కిషోర్ రెడ్డి, బృందావన్ రాజు, అకొండ సూర్య, విజయ లక్ష్మీ, బుద్ధ చెల్లారావు, బన్ని, సాయి, సలీం, సుర్ల శ్రీనివాస్ లు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్దులకు విలువైన సూచనలు చేశారు. అనంతరము అల్లూరి సీతారామరాజు సేవా కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు లక్కాకుల బాబ్జి కార్యక్రమానికి విచ్చేసిన అతిధులకు, విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్

### దెందులూరు, గన్నవరంలో వివాహ వేడుకలు

### హనుమాన్ జంక్షన్‌లో ప్రత్యేక పూజలు



**ఏలూరు (వజ్ర భారతి) మే 08:** ఏలూరు పార్లమెంట్ పరిధిలో శుక్రవారం విస్తృతంగా పర్యటించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పలువురు పార్టీ నేతల ఇంట వివాహాది శుభకార్యాలకు హాజరయ్యారు.ముందుగా దెందులూ రు నియోజకవర్గం చల్లచింతలపూడి గ్రామానికి వెల్లిన ఎంపీ, పార్టీ నేత నాగనబోయిన సత్యనారా యణ -- చంద్రావతి దంపతుల కుమార్తె ప్రసన్న కుమారి వివాహ వేడుకలో పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి మహేష్ అన్న పెళ్లి కానుక అందజేసి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గన్నవరంలో జరిగిన ఏపీ బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి కుమార్తె గీతిక వివాహ వేడుకకు హాజరయ్యారు. వధూవరులను ఆశీర్వదించి మహేష్ అన్న పెళ్లి కానుక అందజేశారు.గన్నవరం వెళ్తూ మార్గమ ధ్యంలో హనుమాన్ జంక్షన్‌లోని అభయాంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్, హనుమాన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ పాలక మండలి ఛైర్మన్, ఈవో ఆలయ మర్యాదలతో ఎంపీకి స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ పూజారులు ఎంపీకి ఆశీర్వచనం అందించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## 10వ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన ఇవాంజిలిన్ కు సత్కారం

**కోటనందూరు, మే 08, వజ్రభారతి :** కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం, భీమవరపుకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివి పరీక్షా ఫలితాలలో 550 మార్కులు సాధించిన కే ఇవాంజెలిన్ ను కోటనందూరు అల్లూరి సీతారామరాజు సేవా కమిటీ ఘనంగా సత్కరించింది. విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఇవాంజిలిన్ కు షీల్డ్, మెడల్, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భీమవరపుకోట హై స్కూల్ ఉపాధ్యాయ బృందం, పలువురు రాజకీయ ప్రముఖులు, సినీ నటులు మహర్షి రమణ, కార్తికేయ అల్లూరి సీతారామరాజు కమిటీ మరియు తల్లిదండ్రులు కే ప్రసాద్ కే కుమారి తదితరులు అభినందించారు.

## ధర్మవరంలో వివాహ వేడుకల్లో పాల్గొన్న ముదునూరి మురళీకృష్ణంరాజు



**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,మే, 8:-** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో నిర్వహించిన రెండు వివాహ వేడుకల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, నరసాపురం పార్లమెంటు పరిశీలకుడు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు పాల్గొన్నారు.బండి తలుపులయ్య-- సత్యవతి దంపతుల కుమార్తె నిరీక్షిత వివాహ వేడుకకు హాజరైన ముదునూరి మురళీకృష్ణంరాజు వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే అనుసూరి వెంకటరమణ కుమార్తె రమ్య వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమాల్లో బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు, యాళ్ల ఏసు, జువ్వల ముసలయ్య, రాపా అప్పన్న, దడాల నాగభూషణం, రాపా రాజేష్, మాజీ వైస్ సర్పంచ్ జువ్వల సత్యనారాయణ, అనుసూరి రాంబాబు, కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## జీలుగుమిల్లి గ్రేస్ మందిర్‌లో చిల్డ్రన్ బైబిల్ క్లాసులు

### పిల్లల ప్రతిభకు ప్రోత్సాహంగా బహుమతులు

### ఎజ్రా శాస్త్రి ఆధ్వర్యంలో విజయవంతంగా బైబిల్ క్లాసులు

### ముఖ్య అతిథిగా ఎస్ఐ వి. క్రాంతి కుమార్



**జీలుగుమిల్లి (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ మే08:** జీలుగుమిల్లి మండల కేంద్రం గ్రేస్ మందిర్‌లో గత ఐదు రోజులుగా నిర్వహించిన చిల్డ్రన్ బైబిల్ క్లాసులు శుక్రవారం ఘనంగా ముగిశాయి.గ్రేస్ మందిర్ అధినేత ఎజ్రా శాస్త్రి మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి వేసవి సెలవుల్లో చిన్నారులకు బైబిల్‌పై ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజు పిల్లలకు బైబిల్ బోధనలతో పాటు నైతిక విలువలను వివరించారు. ఐదవ రోజు సందర్భంగా చిన్నారులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. అలాగే బైబిల్‌పై పరీక్షలు నిర్వహించి పిల్లల ప్రతిభను పరీక్షించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి జీలుగుమిల్లి ఎస్ఐ వి. క్రాంతి కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పిల్లల్లో మంచి ఆలోచనలు, క్రమశిక్షణ పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. చిన్నారులు ఆధ్యాత్మిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు. విజేతలకు ఎస్ఐ క్రాంతి కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. పిల్లలు ఉత్సాహంగా కార్యక్రమాల్లో పాల్గొని సందడి చేశారు. తల్లిదండ్రులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారులను ప్రోత్సహించారు. గ్రేస్ మందిర్ నిర్వాహకులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎజ్రా నిర్మలా శాస్త్రి, కుమ్మరి నాగేంద్ర, గుమ్మల దుర్గారావు, మెడబలిమి తిరుపతి రావు, జ్యోతి, శిరీష, మున్ని, బొంతు వంశీ, మనీషా, బొర్రా శివ, పి.నాగరాజు,లక్ష్మీన్ రావు, తదితరులు పాల్గొన్నారు.



## ద్వారకాతిరుమల దేవస్థానం బోర్డు సభ్యుడిగా రవికుమార్‌కు ఘన సత్కారం

### దాసు సంక్షేమ సంఘం నాయకుల అభినందనలు

### దాసు కుల అభివృద్ధికి అండగా ఉంటానన్న రవికుమార్

జీలుగుమిల్లి (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ మే08 ద్వారకాతిరుమల దేవస్థానం ఆలయ కమిటీ బోర్డు మెంబర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్‌ను దాసు సంక్షేమ సంఘం నాయకులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా దాసు సంక్షేమ సంఘం నాయకుడు సత్యం మాస్టారు మాట్లాడుతూ, గ్రామ పెద్దగా మరియు రాజకీయ రంగంలో అనేక విజయాలు సాధించిన రవికుమార్ దేవస్థానం బోర్డు సభ్యుడిగా ఎన్నిక కావడం ఆనందకరమన్నారు. ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ఏజెన్సీ ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు.దాసు కుల అభివృద్ధికి అండగా ఉంటానన్న రవికుమార్అనంతరం గడ్డమణుగు రవికుమార్ మాట్లాడుతూ, తమ కుటుంబానికి పూర్వం నుంచే స్థానిక దాసులతో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. దాసు కుల సంక్షేమం, అభివృద్ధికి ఎల్లప్పుడూ వెన్నంటి ఉంటానని హామీ ఇచ్చారు. మాల దాసులు పౌరోహిత్యాన్ని కులవృత్తిగా కొనసాగిస్తూ జీవనం సాగించడం అభినందనీయమని పేర్కొన్నారు. కులవృత్తితో పాటు దాసులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గెడ్డం జనార్ధన్, ఉర్ల బాబి, జెట్టి సత్యనారాయణ, కోరం చెన్నకేశవ, సురేష్, పోలుకొండ నరసింహారావు, రాకేష్, బంటి, నేలటూరి తిలక్, బట్టు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం పెళ్లి వేడుకలో రాజకీయ చైతన్యం

### వధూవరులను దీవించిన ముద్రగడ గిరిబాబు





**శంఖవరం వజ్రభారతి ప్రతినిధి. ముఖే.వీరబాబు మే :- 8 :** శంకవరం మండలం పరిధిలోని అన్నవరం హరిహర ఫంక్షన్ హాల్ రాజకీయ కోలహాలానికి వేదికైంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు అన్నవరం వైస్ ప్రెసిడెంట్ బొబ్బిలి వెంకన్న బాబు కుమారుడు వివాహ వేడుక అత్యంత వైభవంగా నిర్వహించగా ఈ శుభకార్యానికి ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు కళ్యాణ వేదికపై నూతన వధూవరులను అభినందించి ఆశీర్వచనాలు అందజేయడంతో పాటు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు నియోజకవర్గస్థాయి అగ్రనాయకత్వం రాకతో వివాహ ప్రాంగణం ఒక్కసారిగా రాజకీయ సందడితో నిండిపోయింది ఈ వివాహ కార్యక్రమంలో మండల కన్వీనర్ నరాల శ్రీను సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా ఎంపీటీసీ దడాల సతీష్ గణేశుల బాబ్జి బెహరా దొరబాబు గౌతు వాసు పిర్ల నాగేశ్వరరావు బలువు హరిబాబు అల్లాడ సూరిబాబు గూనూరి పోతురాజు సింగంపల్లి రాము ఎల్ఐసి నాయుడు టౌన్ ప్రెసిడెంట్ ఆసిన శ్రీను బలువు బాబి బత్తిన రవికుమార్ తాటిపాక కృష్ణ సహా బొబ్బిలి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు రాజకీయ ప్రముఖులు కలయికతో వివాహ వేదిక కాస్త రాజకీయ కోలాహాలాన్ని తలపించింది ముద్రగడ గిరిబాబు కలిసేందుకు అభిమానులు కార్యకర్తలు పోటీ పడటంతో అన్నవరం పరిసర ప్రాంతాలు జన సందోహంగా మారాయి ఈ వేడుక కేవలం కుటుంబ వేడుకగానే కాకుండా పార్టీ శ్రేణుల ఆత్మీయ కలయికకు వేదికగా నిలిచింది

## కర్నూలు, డోన్లో బుల్లెట్ రైలు స్టేషన్లు...

**కర్నూల్ మే 8, వజ్రభారతి ( జిల్లా ఇంచార్జి పద్మావతి ) :** హైదరాబాద్–బెంగళూరు మధ్య ప్రతిపాదించిన హైస్పీడ్ రైలు (బుల్లెట్ రైలు) కర్నూలు జిల్లా మీదుగా దూసుకెళ్లనుంది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులో భాగంగా కర్నూలు, డోన్లో బుల్లెట్ రైలు స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. గంటకు 320 కి.మీ వేగంతో ప్రయాణించే ఈ రైలు అందుబాటులోకి వస్తే, హైదరాబాద్–బెంగళూరుకు కేవలం 2.30 గంటల్లో చేరుకోవచ్చు. ప్రస్తుతం సర్వే పనులు వేగంగా జరుగుతున్నాయని అధికారులు తెలిపారు.



## గ్రామాల్లో ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంచేందుకు

# అవగాహన సదస్సులు నిర్వహించి

### రూరల్ సీఐ పులి శేఖర్

### జొన్నగిరి ఎస్సై ఎన్, సి, మల్లికార్జున


### బాల్య వివాహాలు అరికట్టాలి



**తుగ్గలి మే 8 (వజ్ర భారతి న్యూస్):** తుగ్గలి మండల పరిధిలోని జొన్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న రూరల్ సీఐ పులి శేఖర్ మాట్లాడుతూ మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పోలీసు శాఖ నిరంతరం పనిచేస్తోందని పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ తెలిపారు. మహిళలు, బాలికలపై జరిగే వేధింపులు, దాడులు, బాల్య వివాహాల వంటి సామాజిక సమస్యలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం జొన్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న రూరల్ సీఐ పులి శేఖర్ మాట్లాడుతూ, బాల్య వివాహాలు బాలికల భవిష్యత్తును నాశనం చేస్తాయని అన్నారు. చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల బాలికల విద్య మధ్యలోనే ఆగిపోవడంతో పాటు ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తే ప్రమాదం ఉంటుందని వివరించారు. సమాజ అభివృద్ధికి మహిళల విద్య, భద్రత ఎంతో అవసరమని చెప్పారు.ప్రభుత్వం మహిళల రక్షణ కోసం ఎన్నో చట్టాలు తీసుకొచ్చిందని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలపై వేధింపులు, అనుమానాస్పద ఘటనలు, బాల్య వివాహాల సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.ప్రస్తుతం సోషల్ మీడియా ద్వారా యువత తప్పుదారి పట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. బాలికలు ధైర్యంగా ముందుకు రావాలని, ఎలాంటి సమస్య వచ్చినా పోలీసు శాఖ అండగా ఉంటుందని తెలిపారు. మహిళల రక్షణే పోలీసుల ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు.గ్రామాల్లో ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంచేందుకు పోలీసులు తరచూ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారని చెప్పారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళా సంఘాలు కలిసి పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జొన్నగిరి ఎస్సై ఎన్ .సి. మల్లికార్జున, ఏ పి ఎం రాధాకృష్ణ ,ఐసిడిఎస్ సూపర్వైజర్ అంబికా, టిడిపి నాయకులు మిద్దె వెంకటేష్ యాదవ్, మిద్దె రవి యాదవ్ ,సంఘాల బాలన్న ,సంఘాల కృష్ణ, హోటల్ మల్లీ, పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కిష్టాపురం ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహణకు సిద్ధం

### పూజారి వడ్ల ప్రహల్లాద స్వామి



**తుగ్గలి మే 8 ( వజ్ర భారతి న్యూస్ ):** కర్నూలు జిల్లా తుగ్గలి మండలం తుగ్గలి గ్రామ సమీపంలోని కిష్టాపురం అడవి ప్రాంతంలో వెలసిన శ్రీ కిష్టాపురం ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని పూజారి వడ్ల ప్రహల్లాద గురువారం పాత్రికేయులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలు శ్రీ పరాభవనామ సంవత్సర వైశాఖ బహుళ దశమి సందర్భంగా మే 12, 2026 మంగళవారం నాడు వడ్ల కుటుంబం ఆధ్వర్యంలో జరగనున్నాయి. ఉత్సవాలకు ముందుగా మే 11, 2026 సోమవారం ఉదయం నుంచే పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. మే 12న ఉదయం పూజలు వడ్ల కుటుంబ సభ్యులచే నిర్వహించబడతాయి. అదే రోజు ఉదయం 10 గంటలకు కళశోత్సవం, మధ్యాహ్నం 3 గంటలకు కుంభోత్సవం, సాయంత్రం 5 గంటలకు రథోత్సవం నిర్వహించబడనున్నాయి. ఈ కార్యక్రమాలు పూజారి వడ్ల ప్రహ్లాద్ సమక్షంలో జరుగుతాయన్నారు. సాయంత్రం తుగ్గలి గ్రామంలో స్వామివారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించబడుతుంది. అనంతరం రాత్రి 8 గంటల నుండి భజన కార్యక్రమాలు తుగ్గలి, రాతన, చెన్నంపల్లె భజన బృందాలచే భక్తిశ్రద్ధలతో నిర్వహించబడనున్నాయి. ఈ ఉత్సవంలో ఆంజనేయ స్వామి విగ్రహ తొలి పూజ దాతగా కీ.శే. శ్రీ కాకర్ల కుమార్ గారి సతీమణి శ్రీమతి కవిత (గుజిరీ షాపు, గుత్తి), ఉత్సవ కళశం దాతగా పార్థివ కన్స్ట్రక్షన్స్ తరఫున బిజెపి పత్తికొండ నియోజకవర్గం నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి సేవలందిస్తున్నారు. అన్నదానం కార్యక్రమాన్ని కిష్టాపురం ఆంజనేయ స్వామి భక్తులు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాల కార్యనిర్వాహకులుగా వడ్ల శ్రీనివాసులు వ్యవహరిస్తుండగా, భజన గురువుగా తుగ్గలి హార్మోనిస్ట్ వెంకటేష్ వ్యవహరించనున్నారు. పాంప్లెట్స్ దాతగా కరేపాకుల రంగస్వామి, తుగ్గలి కరేపాకుల చిన్న సహకారం అందించారని, ఈ మహోత్సవంలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆశీర్వాదాలు పొందాలని ఆలయ పూజారి వడ్ల ప్రహ్లాద్ కోరారు.

## వనదుర్గమ్మ వారి ఆలయంలో వైభవంగా ఖడ్గమాల పూజలు ఘనంగా చండీ హోమం



**శంఖవరం వజ్రభారతి ప్రతినిధి. ముఖే.వీరబాబు మే :- 8 :** ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం రత్నగిరి కొండపై వనదేవతగా పూజలు అందుకుంటున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం ఖడ్గమాల పూజలు చండీ హోమం అత్యంత వైభవంగా నిర్వహించారు నూతన అర్చిత సేవగా ప్రారంభమైన ఖడ్గమాల పూజలు ఉదయం 7:30 నుండి 8:30 వరకు నిర్వహించారు రూ. 1,116/- రూపాయల టిక్కెట్ రుసుముతో పలువురు భక్తులు ఖడ్గమాల పూజలలో పాల్గొన్నారు పూజలు అనంతరం వారందరికీ అమ్మవారి రాగి రూపు కంకణం అమ్మవారి కుంకుమ శేష వస్త్రం 250 గ్రాముల పులిహోర ప్రసాదంగా అందజేశారు అనంతరం ఉదయం 9 గంటలకు అమ్మవారికి చండీ హోమం ప్రారంభించారు ఈ సందర్భంగా పండితులు విఘ్నేశ్వర పూజ పుణ్యాహవచనం అమ్మవారికి మూలమంత్రం జపములు సప్తపతి పారాయణములు నిర్వహించారు పూజ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మరియు వేద పండితులు ఋత్విక బృందం తదితరులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు సిబ్బంది భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## కోండ్రుకోట, జిల్లెల్లగూడెం గ్రామాల్లో పీసా చట్టంపై అవగాహన కార్యక్రమం


### గిరిజనులకు పీసా చట్టం ప్రయోజనాలపై అధికారుల వివరణ

### స్వచ్ఛ రథం, ఐవీఆర్ఎస్‌పై కూడా అవగాహన

**పోలవరం (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ మే08:** పోలవరం మండలం కోండ్రుకోట, జిల్లెల్లగూడెం గ్రామ పంచాయతీలలో ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ బాబు ఆధ్వర్యంలో పీసా చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పీసా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వి. సంతోష్ కుమార్, పీసా కోఆర్డినేటర్ పి. సుమలత (ఏలూరు), ఎం. నరేష్ (పార్వతీపురం మన్యం) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు పీసా చట్టం యొక్క అవసరం, గిరిజనులకు కలిగే హక్కులు, చట్టం ద్వారా అందే ప్రయోజనాలపై అధికారులు విపులంగా వివరించారు. గ్రామస్థులు చట్టంపై పూర్తి అవగాహన కలిగి తమ హక్కులను వినియోగించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ బాబు మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛ రథం, ఎస్‌డబ్ల్యూఎంసీ నిర్వహణ, ప్రభుత్వ సేవలపై ప్రజాభిప్రాయం తెలుసుకునేందుకు నిర్వహిస్తున్న ఐవీఆర్ఎస్ విధానంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఎల్. రవికుమార్, కోండ్రుకోట గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఎల్. సత్యనారాయణ, పంచాయతీ అభివృద్ధి అధికారి జి. దుర్గాప్రసాద్, పీసా కమిటీ సభ్యులు పి. బుచ్చిబాబు, టి. రాజు, శ్రీను, ఎం. సింహాచలం, ఎన్జీవో ప్రతినిధి జి. అనిల్ కుమార్, గ్రామ సచివాలయ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాలయం సంస్కృత విద్యాపీఠంలో ప్రవేశాలు ప్రారంభం ..

### పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థ స్వామీజీ



**మంత్రాలయం మే 8, వజ్రభారతి ( కర్నూల్ జిల్లా ఇంచార్జి పద్మావతి ):** గురుసార్వభౌమ సంస్కృతవిద్యా పీఠం మంత్రాలయం, రాయచూరులో 2026–27 విద్యా సంవత్సర ప్రవేశాలు ప్రారంభమైనట్లు మంత్రాలయం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థ స్వామీజీ తెలిపారు. జూన్ 15 నుంచి ప్రారంభం అవుతాయని, 8 ఏళ్లు దాటిన బ్రాహ్మణలకు అవకాశం ఉంటుందన్నారు. ఉచిత విద్య, అన్నం, వసతి కల్పిస్తారని పేర్కొన్నారు. వేదం, వ్యాకరణ, జ్యోతిష్యం, సాహిత్యం బోధిస్తారని చెప్పారు.

# కోండ్రు కోట ,జిల్లెల్లగూడెంలో పీసా చట్టంపై గ్రామసభలు, అవగాహన..

## పీసా చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి: ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ బాబు






పోలవరం మే 8 (వజ్ర భారతి) : పీసా చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పోలవరం ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ బాబు సూచించారు.పోలవరం కోండ్రు కోట ,జిల్లెల్లగూడెం పంచాయతీలలో మే 6,7,8 వ తేదీలలో ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ బాబు ఆధ్వర్యంలో పీసా చట్టంపై గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వి సంతోష్ కుమార్ ,ఏలూరు పీసా కోఆర్డినేటర్ పి సుమలత ,పార్వతీపురం పీసా కోఆర్డినేటర్ ఎం నరేష్ పాల్గొని గ్రామ ప్రజలకు పీసా చట్టం ప్రాముఖ్యత, ఉపయోగాలు గురించి వివరించారు., పీసా చట్టం అవశ్యకత,పీసా చట్టం ను అనుసరించి గిరిజనులకు జరిగే ప్రయోజనాలు వంటి పలు అంశాల గురించి గిరిజన ప్రజలకు అవగాహన కల్పించారు. పిసా చట్టం గిరిజన ప్రాంతంలోని ఏ విధంగా అమలవుతోంది, దాని వలన గిరిజనులకు కలుగుతున్న లాభాలపై గిరిజనులను అడిగి తెలుసుకున్నారు. పెసా చట్టం గిరిజనులకు రక్షణ కవచమని, గిరిజన సంప్రదాయాలను, సంస్కృతిని కాపాడుకోవడంతో పాటు సహజ వనరులను ఉపయోగించుకోవడం, గిరిజనులు దోపిడీ నుంచి విముక్తి కలిగించేలా ఈ చట్టం ఉందని గిరిజనులు వివరించారు.అనంతరం స్వచ్ఛ రథం, ఎస్ డబ్ల్యు పిసి నిర్వహణ,ప్రభుత్వ పనితీరుపై ప్రభుత్వం వారు నిర్వహించే ఐ వి ఆర్ ఎస్ గురించి పోలవరం మండలం మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ శ్రీనివాస్ బాబు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ ఎల్ రవికుమార్, కోండ్రు కోట గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఎల్ సత్య నారాయణ, పంచాయతీ అభివృద్ధి అధికారి జి దుర్గా ప్రసాద్, కోండ్రు కోట గ్రామ పీసా కమిటీ సభ్యులు పి బుచ్చిబాబు,టి రాజు, శ్రీను,ఎం సింహాచలం, ఐ టి డి ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ జి అనిల్ కుమార్,గ్రామ సచివాలయం సిబ్బంది, ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ రాజశేఖర్ ఆర్థిక సాయంతో నిరుపేదలకు భోజన పొట్లాల పంపిణీ





**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,మే, 8:** సమాజ సేవలో ముందుండే జర్నలిస్ట్ రాజశేఖర్ ఆర్థిక సాయంతో పట్టణంలోని నిరుపేద వృద్ధులు, బిక్షాటన చేసే వారికి శుక్రవారం భోజన పొట్లాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని వివేకానంద సేవా సమితి సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలో ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్న వృద్ధులు, ఆశ్రయం లేని వారు, బిక్షాటన చేస్తూ జీవించే వారికి ఈ భోజన పొట్లాలు అందజేయడం ద్వారా మానవతా సేవను చాటిచెప్పారని స్థానికులు అభినందించారు. జర్నలిస్ట్ రాజశేఖర్ ఎప్పటికప్పుడు సామాజిక సేవా కార్యక్రమాలకు అండగా నిలుస్తూ అవసరమైన వారికి చేయూతనందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివేకానంద సేవా సమితి సభ్యుడు పెండ్యాల రాజు మాట్లాడుతూ, జర్నలిస్ట్ రాజశేఖర్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయమని అన్నారు. ఆయన సహకారంతో 30 మంది నిరుపేద వృద్ధులు, బిక్షాటన చేసేవారికి ఆహార పొట్లాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం అందిస్తే ఇలాంటి వారికి మరింత మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య ఉపాధ్యక్షుడు గొల్లపూడి త్రిమూర్తులు, సి.రాయవరం మాజీ సర్పంచ్ దేవర శ్రీను, మండల జనసేన ఉపాధ్యక్షుడు పలివెల వెంకటేష్, సునీల్, దాసరి కృష్ణ, సేనాధిపతి రాజు, సీనియర్ జర్నలిస్ట్ దంగేటి శ్రీను, డోర్ షాప్ రమేష్, మెడికల్ షాప్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం సేవా సమితి సభ్యులను ప్రజలు అభినందించారు.

# అంకన్నగూడెం ప్రాంతానికి ఫీల్డ్ అసిస్టెంట్ నియమించాలని డిమాండ్

## ఉపాధి హామీ పనుల పర్యటనలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల ఆందోళన

## నమోదు కాని పనిదినాలు కూలీలకు న్యాయం చేయాలి

**జీలుగుమిల్లి (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ మే08:** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామీణ ఉపాధి హామీ పనుల పర్యటనలో భాగంగా ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులు గుడెల్లి వెంకట్రావు పూచికపాడు ఉపాధి పనుల ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంకన్నగూడెం పంచాయతీ పరిధిలో ఫీల్డ్ అసిస్టెంట్ లేకపోవడంతో ఉపాధి పనులకు తీవ్ర అంతరాయం కలుగుతోందన్నారు. పని చేసిన ఫోటోలను యాప్‌లో అప్‌లోడ్ చేసే సిబ్బంది లేకపోవడంతో కూలీల పనిదినాలు నమోదు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫోటోలు అప్‌లోడ్ కాకపోతే పని చేసినట్టుగా గుర్తించకపోవడంతో ప్రజలు ఉపాధి పనులకు వెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదని తెలిపారు. పూచికపాడు, అంకన్నగూడెం పరిసర గ్రామాల్లో కూలీలు ఐదు నుంచి ఆరు రోజుల పాటు పని చేసినా యాప్‌లో నమోదు కాకపోవడంతో వేతనాలు అందడం లేదన్నారు. వెంటనే పర్మినెంట్ ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియమించి, నమోదు కాని పనిదినాలను గుర్తించి కూలీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.అలాగే పని ప్రదేశాల్లో కనీస మౌలిక సదుపాయాలు లేక కార్మికులు ఎండలోనే పని చేస్తున్నారని విమర్శించారు. పాత ఉపాధి హామీ చట్టంలో ఉన్నట్లుగా టెంట్లు, మెడికల్ కిట్లు, మజ్జిగ వంటి సౌకర్యాలను కల్పించాలని కోరారు. యాప్‌లో లోడ్ కాకుండా ఉన్న పని వేతనాలను గుర్తించి పనిచేసిన కార్మికులకు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీతారామయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గంగులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# నిడదవోలు పోలీసుల ఆధ్వర్యంలో యూత్ కనెక్ట్

## యువత డ్రగ్స్ కు బానిసలు కావద్దు ఎస్సై జయరాజ్

**నిడదవోలు మే 8 వజ్రభారతి (గురునాథరెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్):** తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నర్సింహ కిషోర్ ఆదేశాల మేరకు డిఎస్పీ దేవకుమార్ ఆధ్వర్యంలో నిడదవోలు సీఐ తిలక్ పరివేక్షణలో పట్టణంలోని చాగల్లు రోడ్డు నందు యూత్ కనెక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించిన పట్టణ ఎస్సై జయరాజు ఈ సందర్భంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మాదకద్రవ్యాల వాడకం వల్ల శారీరక మానసిక ఆరోగ్యం పాడవడమే కాకుండా భవిష్యత్ నాశనం అవుతుందని వాటి వైపు యువత ఆకర్షితులు కాకుండా దూరంగా ఉండాలని విద్యార్థులకు యువతకు సూచించారు డ్రగ్స్ విక్రయాలు రవాణా వినియోగంపై ప్రభుత్వం విధించే కఠిన చట్టాలు మరియు శిక్షల గురించి వారికి అవగాహన కల్పించి డ్రగ్స్ విక్రయ రవాణా కార్యక్రమాలను సాగించే వారి వివరాలను వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్న పట్టణ ఎస్సై జయరాజ్ ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు






# ఘనంగా ప్రారంభమైన నేరేళ్ళమ్మ తల్లి జాతర మహోత్సవాలు

**శంఖవరం వజ్రభారతి ప్రతినిధి. ముఖే.వీరబాబు మే :- 8 :** అన్నవరం గ్రామ దేవతగా నీరాజనాలు అందుకుంటున్న నేరేళ్లమ్మ తల్లి జాతర మహోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి తొలి రోజున దేవస్థానం అధికారులు పాలక మండల సభ్యులు అమ్మవారికి సారెను సమర్పించారు నూతన వస్త్రాలు పసుపు కుంకుమ గాజులు వివిధ ఫలములు పుష్పాలతో కూడిన సారెను దేవస్థానం ప్రధాన అర్చకులు కోట సుబ్బయ్య నేతృత్వంలో పాలక మండలి సభ్యులు పర్వత సురేష్ వేములపల్లి కాంతారావు కామర్స్ చిరంజీవి రావు ఇందుగబిల్లి లోవకుమారి డిప్యూటీ కమిషనర్ బాబురావు ఏఈఓ దామెర కృష్ణారావు తదితరులు సత్యదేవునికి ప్రధానాలయం నుండి మంగళ వాయిద్యాలు వేదమంత్రాలు నడుమ వేడుకగా మెట్లు మార్గం ద్వారా ఊరేగింపుగా నేరేళ్లమ్మ తల్లి ఆలయానికి చేరుకుని అమ్మవారికి సారే సమర్పించారు ఈ సందర్భంగా ఆలయం వద్ద అమ్మవారికి ప్రధాన అర్చకులు కోట సుబ్బయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ చెక్కుల రమణ అర్చకులు ఇంద్రగంటి వెంకటేశ్వర్లు వేద పండితులు గంగాధరభట్ల గంగ బాబు చిట్టి శివ కళ్యాణ బ్రహ్మ చామర్తి కన్నబాబు పాలంకి చిన్న పట్టాభి తదితర ఋత్విక బృందం సత్య దేవుని సేవ బృందం తదితరులు పాల్గొన్నారు ఈ నెల 16న అమ్మవారికి జాతర మహోత్సవం శుక్రవారం నుండి ప్రారంభమై నేరేళ్ళమ్మ తల్లి జాతర మహోత్సవాలు 8 రోజులపాటు ఘనంగా జరిగి 16వ తేదీన గ్రామోత్సవం తో ముగిస్తాయి ప్రతిరోజు ఆలయంలో అమ్మవారికి ప్రతి రోజు విశేష పూజలు అమ్మవారి గరగల ఊరేగింపు నిర్వహిస్తారు 16న నేరేళ్ళమ్మ జాతర సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు బల్ల వేషాలు వివిధ సంస్కృత కార్యక్రమాలతో గ్రామమంతా వైభవంగా ఊరేగింపు నిర్వహిస్తారు ప్రత్యేక కార్యక్రమాన్ని అన్నవరం దేవస్థానం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతాదియి

# శ్రీ చైతన్య ఆటో యూనియన్‌కు నూతన కమిటీ

## ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షుడు బోరంగం రాంబాబు

## యూనియన్ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం



**పోలవరం (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ మే08:** పోలవరం మండలం కన్నాపురం అడ్డరోడ్డు వద్ద శ్రీ చైతన్య ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.యూనియన్ అధ్యక్షుడిగా బోరంగం రాంబాబు ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షుడిగా ఈర్నల్ జాను బాధ్యతలు స్వీకరించారు.ప్రధాన కార్యదర్శిగా ముత్యాల వెంకన్నను ఎంపిక చేశారు.కోశాధికారిగా కొత్తపల్లి నాగరాజు ఎన్నికయ్యారు.రూట్ అధ్యక్షుల నియామకంతాళ్లపూడి రూట్ అధ్యక్షుడిగా షేక్ రాజును నియమిం చారు. కన్నాపురం రూట్ అధ్యక్షుడిగా చిన్నం వెంకన్న బాధ్యతలు చేపట్టారు. బోడిగూడెం కంపెనీ రూట్ అధ్యక్షుడిగా సోమరూత నాని ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా సభ్యులందరూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.యూనియన్ అభివృద్ధికి అందరూ ఐక్యంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

# అర్ధరాత్రి ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ...

## గర్భిణికి అండగా ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ





**తణుకు, వజ్రభారతి, మే 8:** తణుకు పట్టణంలో అర్థరాత్రి సామాన్య వ్యక్తిలా బైక్‌పై పర్యటించిన ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సేవల పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, డ్యూటీ డాక్టర్లు మరియు సిబ్బందితో మాట్లాడి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఇదే సమయంలో హై బీపీతో అత్యవసర పరిస్థితిలో ఏలూరుకు రిఫర్ అయిన తణుకు రెండవ వార్డుకు చెందిన గర్భిణి అనూషకు ఎమ్మెల్యే స్వయంగా అంబులెన్స్ ఏర్పాటు చేసి వెంటనే మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు. అక్కడి వైద్యులతో నేరుగా మాట్లాడి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ప్రజారోగ్యం పట్ల అప్రమత్తతతో పాటు ఆపదలో ఉన్న గర్భిణికి అండగా నిలిచిన ఎమ్మెల్యే సేవాభావం స్థానికుల ప్రశంసలు అందుకున్నారు వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.



# చదువు, ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి, కిశోర బాలికలకు అవగాహన

**ఉండ్రాజవరం,వజ్ర భారతి,మే 8:** కిశోర బాలికలు చదువు, ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి, తమ కాళ్లపై నిలబడి పలువురికి ఆదర్శంగా నిలవాలని ఐసిడిఎస్ ఆర్.జెడి బి.సుజాతరాణి సూచించారు. శుక్రవారం మండలంలోని తాడిపర్రు అంగన్ వాడీ కేంద్రంలో కిశోర వికాసం పేర వేసవి శిక్షణా తరగతులను నిర్వమించారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆడపిల్లలు సఖి, మగపిల్లలను యువగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. వారంలో మంగళ, శుక్రవారాలు ప్రత్యేక వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తారన్నారు. వ్యక్తిగత శుభ్రత గురించి, కిశోర బాలికల సాధికారత వంటి వాటిపై అవగాహన కల్పిస్తారన్నార. చదువు, రక్తహీనత, ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలన్నారు. వేలివెన్ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ ఇర్ఫాన్ డాక్టర్ సమ్రీన్ అధ్యక్షతన కిషోర బాలికలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. బాలికలను ఉద్దేశించి పోషకాహార లోపం వల్ల వచ్చు వ్యాధులు , రక్తహీనత రాకుండా తీసుకోవలసిన ఆహారము, ఐరన్ మాత్రలు, గురించి, వ్యక్తిగత పరిశుభ్రత గూర్చి అవగాహన కల్పించారు. ప్రతీ గురువారం అన్ని స్కూల్స్ నందు ఐరన్ మాత్రలు, ఆరు నెలలకోసారి నులిపురుగు నిర్మూలనా మాత్రలు పంపిణీ జరుగుతుందన్నారు. ప్రతిఒక్క విద్యార్థి ఐరన్ మాత్రలు, ఆల్బండజోలు మాత్రలు నోటిద్వారా తీసుకోవాలని, మంచి నీరు ఎక్కువగా త్రాగాలని, వడ గాలుపు తగిలితే తీసుకోవలసిన జాగ్రత్తలు, ఓ ఆర్ ఎస్ ద్రావణం ప్రాముఖ్యత గూర్చి, ద్రావణం కలుపు విధానము గూర్చి వివరించారు. ఇంటిలో ఓ ఆర్ ఎస్ లేకపోతే, కాచి చల్లార్చిన నీటిలో చిటికెడు ఉప్పు, చారెడు పంచదార తో ద్రావణం తయారు చేసి త్రాగవలెనని తెలియ జేయడం జరిగినది.ఈ ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకురాలు కె. కె.సుభాషిణి, ఏ ఎన్ ఎం లు కె.సునీత, బి భాగ్యలక్ష్మి, సిడిపిఒ ఆశ రోహిణి, సూపర్ వైజర్ ఎం.బాలసరస్వతి, ఎంఎల్ హెచ్ వి.ప్రశాంతి, అంగన్వాడీలు గిరిజ, రాణి, కృప, అనంత, ఆశలు, చిన్నారులు పాల్గొన్నారు.

# కోటసత్తెమ్మ అమ్మవారికి విరాళం అందజేసిన ఎన్సీఎన్ అధినేత నీలం నాగేంద్రప్రసాద్



**నిడదవోలు మే 8 వజ్రభారతి (గురునాథరెడ్డి నియోజకవర్గ ఇన్ఛార్జ్):** తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసియున్న కోట సత్తెమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నిడదవోలుకు చెందిన నీలం కమ్యూనికేషన్ నెట్వర్క్ అధినేత నీలం నాగేంద్రప్రసాద్ సరిత దంపతులు అనంతరం దేవస్థానం పర్యవేక్షకుడు పి శ్రీనివాసరావుకు 1.00.116/- విరాళం చెక్కును అందజేసిన నాగేంద్రప్రసాద్ దంపతులు.

# కుష్టు వ్యాధిగ్రస్తులకు నర్స్ గా సేవ చేశా

## అంతర్జాతీయ నర్స్ డే వారోత్సవాలలో తన జ్ఞాపకాలను వెల్లడించిన టీజిఐఐసి చైర్ పర్సన్: నిర్మలా జగ్గారెడ్డి




**సంగారెడ్డి, వజ్రభారతి, మే 08 (డా.ఏర్పుల శ్రీనివాస్):** సంగారెడ్డి ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆధ్వర్యంలో సంగారెడ్డి కలెక్టరేట్ ఆడిటోరియంలో ఇంటర్ నేషనల్ నర్సింగ్ డే వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి నిర్మలా జగ్గారెడ్డి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ తాను రాజకీయాలలోకి రాకముందు నర్స్ గా పనిచేసిన అనుభవాలను అందరితో పంచుకున్నారు. ఒక మారుమూల గ్రామం నుండి వచ్చిన తాను నర్సింగ్ వృత్తి మీద ఎంతో ఇష్టంతో బీఎస్సీ నర్సింగ్ చదువుకున్నానని తెలిపారు. నర్స్ గా ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ వృత్తి జీవితం లో భాగంగా 8 సంవత్సరాలు కుష్టు రోగుల వార్డులో పని చేసి వారికి సేవలు అందించానని తెలిపారు. తన భర్త జగ్గారెడ్డి ప్రోత్సాహంతో ఉద్యోగం మానేసి రాజకీయాలలోకి వచ్చానని నర్సింగ్ విద్యార్థులకు తన అనుభవాలను వివరించారు.




# విద్యుత్తు సమస్యలకు శాశ్వత పరిష్కారం

- కూటమి ప్రభుత్వంలో దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం
- గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు
- రూ. 1.77 కోట్లతో విద్యుత్తు లైను నిర్మాణ పనులు ప్రారంభం
- దువ్వ నుంచి అత్తిలి వరకు విద్యుత్తు లైను నిర్మాణం







**తణుకు, వజ్రభారతి, మే 08:** అత్తిలి మండలంలో గ్రామాలకు సంబంధించి దీర్ఘకాలిక విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం అత్తిలి మండలం పరిధిలోని దువ్వ 220 కెవి సబ్ స్టేషన్ నుంచి 33కెవి విద్యుత్తు లైను 9.5 కిలోమీటర్ల మేర రూ. 1.77 కోట్లు విలువైన పనులను శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. తణుకు విద్యుత్ సబ్స్టేషన్ నుంచి ప్రత్యామ్నాయంగా దువ్వ విద్యుత్ సబ్స్టేషన్ నుంచి విద్యుత్తు సరఫరా చేసేందుకు వీలు కలుగుతుందని చెప్పారు. కేవలం కూటమి ప్రభుత్వంలోనే ఇలాంటి దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం అమలు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో తాను ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో ఈ పనులకు ప్రతిపాదనలు చేసినట్లు గుర్తు చేశారు. అయితే గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పనులు చేపట్టామని చెప్పారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో నిధులు సమకూర్చి ప్రత్యామ్నాయ విద్యుత్తు లైను నిర్మించడానికి చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు వ్యవసాయ అవసరాలతో పాటు గృహ అవసరాలు ఆక్వా చెరువుల అవసరాలు తీర్చే విధంగా ఈ పనులు పరిష్కారం లభిస్తుందని అన్నారు. నియోజకవర్గంలో 22 నెలల కూటమి పరిపాలనలో అనేక శాశ్వత సమస్యలకు పరిష్కారం తీసుకువచ్చామని చెప్పారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి రూ.50 కోట్లు విలువైన పనులు చేపట్టామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు సంబంధించి ఇంటింటికి సోలార్ అందించే రూ. 32 కోట్లు విలువైన పనులు చేపట్టామని పేర్కొన్నారు. గ్రామాల్లో లోఓల్టేజీ సమస్యల పరిష్కారానికి ప్రతిపాదనలు చేసి ఇప్పటికే పనులు పూర్తి చేశామని తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాల్లో గ్రామాల్లో ఎక్కడ లో ఓల్టేజీ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అత్తిలిలో 220 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి ప్రణాళికలు చేస్తున్నామని ఇందుకు సంబంధించి భూసేకరణ పనులు పనులు పూర్తిచేసుకుని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని గుర్తు చేశారు. మంచిలి గ్రామంలో 33 కెవి సబ్ స్టేషన్ నిర్మించి లో వోల్టేజి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే రాధాకృష్ణ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ చిత్తారమ్మ విగ్రహం ప్రతిష్టాపనతో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహణ



**జిన్నారం, వజ్ర భారతి,మే 08(డా. ఏర్పుల శ్రీనివాస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మున్సిపల్ పరిధిలోని కొర్లకుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ చిత్తారమ్మ దేవాలయంలో శుక్రవారం నిర్వహించిన అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని.. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి, అనంత ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి కృపతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడి పంటలతో అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మాజీ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిన్నారం జి.వెంకటేశం గౌడ్, బొల్లారం బాల్ రెడ్డి, పులిగిల్ల ప్రకాశం చారి,జిన్నారం మున్సిపల్ చైర్మన్ నాకీర్తి జనార్ధన్, జిన్నారం బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్లు,కాజిపల్లి గద్దె నర్సింలు, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నాయి కోటి రాజేష్, ఆది రామకృష్ణ, భీమ్ రావు, బిఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# కానుకుంట,వీరారెడ్డిపల్లిలో ఎన్ ఆర్ ఎల్ ఎం బృందం పర్యటన

- మహిళా సంఘాల పనితీరుపై ప్రశంసలు
- ఎఫ్ ఎన్ హెచ్ డబ్ల్యు కార్యక్రమాలపై అవగాహన
- మహిళలు డ్వాక్రా సంఘాల ద్వారా ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదగాలి
- ఎన్ ఐ ఆర్ డి అధికారి వెంకటేశ్వర్లు





**గుమ్మడిదల, వజ్రభారతి, మే 08. న్యూస్(డా.ఏర్పుల శ్రీనివాస్):** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపల్ కానుకుంట, వీరారెడ్డిపల్లి గ్రామాలలో నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్(ఎన్ ఆర్ ఎల్ ఎం) బృందం పర్యటించింది. ఫుడ్, న్యూట్రిషన్, హెల్త్ అండ్ వాష్(ఎఫ్ ఎన్ హెచ్ డబ్ల్యు) కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాలకు అందిస్తున్న అవగాహన కార్యక్రమాలను బృందం పరిశీలించింది. ఈ ఈ కార్యక్రమానికి ఎన్ ఐ ఆర్ టి అధికారి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొని కనుకుంట గ్రామ సంఘాల విజన్ ప్రణాళికను తెలుసుకున్న బృందం సభ్యులు ఆకర్షితులయ్యారు. మహిళా సంఘాలు గ్రామాభివృద్ధిలో చురుకైన పాత్ర పోషిస్తూ పలు మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని ప్రశంసిస్తూ, మాట్లాడుతూ కానుకుంటలో నిర్వహిస్తున్న కిచెన్ గార్డెన్ బృందం పరిశీలించడం జరిగింది. తెలంగాణ సంప్రదాయా న్ని ప్రతిబింబించే విధంగా మిల్లెట్ బోనం, వెజిటేబుల్ బతుకమ్మతో పాటు ప్రతిరోజు ఆహారంలో తీసుకోవాల్సిన త్రివర్ణ వెజిటబుల్ పథకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అంగన్వాడీ ద్వారా అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకుని, ఏ ఎన్ ఎం,ల ఆశా వర్కర్ల సేవలను మహిళలు ఎలా వినియోగించు కుంటున్నారో వివరాలు సేకరించా రు. ఇక్కడి మహిళా సంఘాల మెచ్చుకోదగ్గదని, తమకు ఉపయోగపడే అనేక కొత్త విషయాలను నేర్చుకుని వెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానుకుంట సర్పంచ్ పెంటారెడ్డి, ఉప సర్పంచ్ పాష నేషనల్ మిషన్ మేనేజర్ వసుధ శుక్ల అన్ని రాష్ట్రా యాంకర్ పర్సన్ స్టేట్ నోడల్ అధికారి సురేఖ, జూనియర్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పి.రాజు, ఆర్.మాధురి, జిల్లా అధికారులు ఏపీఎం హెచ్.డి వెంకట్ ,ఏపీఎం ఐబీ శివకుమార్. స్త్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ రేష్మ ఏపీఎం నరేందర్,సీసీలు వరలక్ష్మి, భాగ్యలక్ష్మి, కృష్ణ, మెహరున్నిసా వీఓఏలు ఉమారాణి, వీఓఏ కల్పన, మహేశ్వరి,ఆశా వర్కర్లు నవనీత, అంగన్వాడీ టీచర్లు బులక్ష్మి, దేవి గ్రామ సంఘం అధ్యక్షురాలు రేణుక, శామల సంఘంల సభ్యులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ ప్రభుత్వం లిఫ్ట్ విధానం ఎంచుకోవడం వల్ల రాష్ట్రంపై భారం పడింది: జూపల్లి

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పర్యటనలో ఉన్న తెలంగాణ పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రధానంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన సాగునీటి విధానాలపై విమర్శలు గుప్పించారు. సహజసిద్ధమైన ప్రవాహం (గ్రావిటీ) ద్వారా నీటిని అందించే అవకాశమున్న తుమ్మిడిహట్టిని పక్కన పెట్టి, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా విద్యుత్ ఖర్చుతో కూడిన 'లిఫ్ట్' విధానాన్ని ఎంచుకోవడం వల్ల రాష్ట్రంపై భారీ ఆర్థిక భారం పడిందని ఆయన మండిపడ్డారు. 2008లో వైసీపీ హయాంలో 16 లక్షల ఎకరాల లక్ష్యంతో ప్రారంభమైన ఈ ప్రాజెక్టును కాళేశ్వరం పేరుతో రీ-డిజైన్ చేయడం వల్ల సిర్పూర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి ప్రాంతాల రైతులకు అన్యాయం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోవడంతో ప్రస్తుతం ఆ ప్రాజెక్టు నిరుపయోగంగా మారిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం తుమ్మిడిహట్టిని పూర్తి చేయడానికి సిద్ధంగా ఉందని జూపల్లి స్పష్టం చేశారు. 150 మీటర్ల బరాజ్ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించే ప్రయత్నం చేస్తామని, దీనివల్ల పొరుగు రాష్ట్రంలో ముంపు సమస్య ఉండదని ఆయన వివరించారు.

# పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది: మాజీ మంత్రి కారుమూరి

**తణుకు, వజ్రభారతి, మే 8:** జగన్ 2.0లో పార్టీ కోసం శ్రమించిన కార్యకర్తలు, నాయకులకు ఆయన కొండంత అండగా ఉంటారని మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం 34 వార్డుల పార్టీ ముఖ్య నాయకులకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఒక గుర్తింపు కోసం ఐడీ కార్డు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచే నేరుగా వస్తుందని అన్నారు. ప్రతి కార్యకర్త వివరాలు జగన్ పరిశీలనలోనే ఉంటాయని స్పష్టం చేశారు. పార్టీ సంస్థాగత నిర్మాణమే ముఖ్య లక్ష్యంగా పార్టీ కార్యకర్తలంతా పనిచేయాలని పిలుపునిచ్చారు. పట్టణ పరిధిలో వార్డు నాయకులు, పార్టీ వివిధ కమిటీల నాయకులు పార్టీ బలోపేతానికి తీవ్రంగా శ్రమించాలని కోరారు. ప్రతి నాయకుడు, కార్యకర్త పార్టీ కోసం తన బలం, బలగాన్ని పెంచుకోవాలని అదే రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి సద్వినియోగపడుతుందని అన్నారు. భవిష్యత్తులో కార్యకర్తలకు మంచి ప్రయోజనాలు ఉంటాయని, దేశ వ్యాప్తంగా కార్యకర్తలకు అండగా నిలబడింది వైఎస్సార్‌సీపీ ఒక్కటేన నే గుర్తింపు వస్తుందని అన్నారు.

**తణుకులో బలమైన నాయకత్వం ఉంది..**



తణుకులో వైఎస్సార్‌సీపీకి మంచి బలమైన నాయకత్వం ఉందని వైఎస్సార్‌సీపీ తణుకు నియోజకవర్గ పరిశీలకులు కొట్టు వెంకట నాగు అన్నారు. తణుకు పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అధికారపార్టీ ఎన్ని ఒడిదుడుకులు తీసుకువచ్చినా తణుకులో పార్టీ క్యాడర్ ఎంతో ధైర్యంగా ఉందని, అందుకు కారణం మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. రానున్న రోజుల్లో పార్టీ కోసం అధికంగా శ్రమించాల్సిన పరిస్థితులు రానున్నాయని అందుకు అందరూ సిద్దంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ చేసే క్రమంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం రాష్ట్రంలోనే అధికంగా చేశారని గుర్తుచేశారు. రానున్న రోజుల్లో అదే స్ఫూర్తితో పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ సంస్థాగత నిర్మాణానికి కృషిచేయాలని అన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు మారిశెట్టి శేషగిరి, పంచాయితీరాజ్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి సీతారాం, నియోజకవర్గ మహిళాధ్యక్షురాలు మెహర్ అన్సారీ, డాక్టర్ దాట్ల సుందరరామరాజు, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు కొత్తపల్లి చరణ్, పట్టణ యూత్ అధ్యక్షుడు కలిశెట్టి ప్రకాష్, నియోజకవర్గ ప్రచారకమిటీ అధ్యక్షుడు గెల్లా జగన్, ఎస్సీసెల్ పట్టణ అధ్యక్షుడు పెనుమాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐనోలు నుండి ఇంద్రేశం ప్రాంతాల్లో పెరుగుతున్న గాలికాలుష్యం ప్రజా ఆరోగ్యం పై ముప్పు





**ఇటుక బట్టీల కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలు**

**ఇటుక బట్టీల దుమ్ముతో గ్రామస్తుల ఆందోళన కాలుష్య నియంత్రణకు డిమాండ్**

**ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్న ఇటుక బట్టీలు**

**సంబంధిత శాఖల చర్య పై ఎదురుచూపులు**

**ఇంద్రేశం మున్సిపాలిటీలో కాలుష్యకాటుకు ప్రజలు బలైపోతున్నారు**

**అధికారులు చర్యలు తీసుకోవాలి కాలుష్యాన్ని నియంత్రణ నిబంధనలు ఎక్కడ?**

**ఇటుక బటీలపై కఠిన చర్యలు కోరుతున్న స్థానికులు**

**పటాన్చెరు నియోజకవర్గం మే 08 ఇంద్రేశం మున్సిపాలిటీ వజ్ర భారతి న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోని ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని ఐనోలు, ఇంద్రేశం, రామేశ్వరం బండ ప్రాంతాల్లో కొనసాగుతున్న ఇటుక బట్టీల వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటుక బట్టీల నుంచి వెలువడుతున్న దట్టమైన పొగ, దుమ్ము కారణంగా గాలి కాలుష్యం రోజురోజుకూ పెరుగుతూ ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రత్యేకంగా చిన్నపిల్లలు, వృద్ధులు శ్వాసకోశ సంబంధిత సమస్యలు, దగ్గు, అలర్జీలు వంటి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. వ్యవసాయ భూములపై కూడా దుమ్ము పేరుకుపోవడంతో పంటల దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇటుక బట్టీల



యాజమాన్యాలు కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించిన గ్రామస్తులు, సంబంధిత కాలుష్య నియంత్రణ శాఖ అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఇటుక బట్టీలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా అధికారులు తక్షణమే స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రాంతీయులు స్పష్టం చేస్తున్నారు.

## మంత్రి దామోదర్ రాజనర్సింహ ని కలిసిన సంస్కృత భాషాపండితులు

**మెదక్ జిల్లా కొల్చారం లో సాంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటు పై విజ్ఞప్తి**

**సంస్కృత భాష పూర్వ వైభవానికి కృషి**

**సానుకూలంగా స్పందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ**



**మెదక్ జిల్లా మే 08 వజ్ర భారతి న్యూస్ రిపోర్టర్ (బి.మహేందర్):** రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ సాంస్కృత భాషా కోవిదులు, పండితులు మాజీ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి ఆధ్వర్యంలో మెదక్ జిల్లాలోని కొల్చారం లో ప్రముఖ సాంస్కృత భాషా పండితుడు మల్లినాథసూరి. పేరుతో సంస్కృతిక విశ్వవిద్యాలయం ఏర్పాటుపై సమావేశమయ్యారు.ఈ సమావేశంలో సంస్కృత భాష విశిష్టతపై మంత్రి దామోదర్ రాజనర్సింహ భాషా కోవిదులు, పండితులతో చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి రాష్ట్రంలో సాంస్కృత భాషా ప్రాధాన్యతను, నేటి తరానికి తెలియచేయాలనే ప్రధాన లక్ష్యంతో సాంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటుపై గతంలో ఇచ్చిన జారీచేసిన మార్గదర్శకాలపై చర్చించారు. సంస్కృత భాష నేటి తరానికి అందించాల్సిన ఆవశ్యకతపై మంత్రి పండితులతో సుధీర్ఘంగా చర్చించారు వారి సూచనలను, సలహాలను మంత్రి స్వాగతించారు. సంస్కృత భాషలో మహాకావ్యాలైన మేఘసందేశం, కుమారసంభవం, రఘువంశం లను తన వ్యాఖ్యానాలతో జనరంజకం చేసిన గొప్ప భాషా పండితుడు మల్లినాథసూరి మెదక్ జిల్లా లో జన్మించారని పండితులు మంత్రికి వివరించారు.మల్లినాథసూరి సంస్కృత భాషాభివృద్ధికి చేసిన గొప్ప సేవలను దృష్టిలో పెట్టుకొని వారి పేరుతో విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని భాషా పండితులు మంత్రికి విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తిపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సానుకూలంగా స్పందించారు.సంస్కృతానికి పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి కృషి చేయాలని సూచించారు. విశ్వవిద్యాలయ ఏర్పాటుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.తో చర్చిస్తానని వెల్లడించారు.



## నిరుపేదలకు ఆపన్నహస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్ చెరువు మే 08 (వజ్ర భారతి న్యూస్): ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆపన్న హస్తం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం ఎస్ ఎన్ కాలనీకి చెందిన నగారిగారి మరియమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఈ క్రమంలో మెరుగైన చికిత్స కోసం ఎమ్మెల్యే జిఎంఆర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుండి మంజూరైన ఒక లక్ష 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసి పత్రాలను శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో రామేశ్వరంబండ కౌన్సిలర్ అంతి రెడ్డి పాల్గొన్నారు





## గుమ్మడిదలలో ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్ష శిబిరం

**మహిళల ఆరోగ్య రక్షణకు గుమ్మడిదలలో ప్రత్యేక వైద్య శిబిరం**

**పటాన్చెరు, వజ్రభారతి, మే 8:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో ఏఐజి హాస్పిటల్, తెలంగాణ ప్రభుత్వం గ్రాన్యూల్స్ కంపెనీల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్ష శిబిరం నిర్వహించారు. మండల వైద్యాధికారి డాక్టర్ ఎస్. మధుకర్ పర్యవేక్షణలో మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యా రెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళల ఆరోగ్య రక్షణకు ఇలాంటి శిబిరాలు ఎంతో అవసరమని చైర్మన్ తెలిపారు. మొత్తం 70 మంది మహిళలకు పూర్తి స్థాయి వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షల నివేదికలను మూడు రోజుల్లో అందజేయనున్నట్లు వెల్లడించారు. మే 12న అన్నారం వార్డు కార్యాలయంలో మరో శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రజ్ఞ చిగురుపాటి, కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజలందరిపై పెద్దమ్మతల్లి చల్లని చూపు ఉండాలి

**చిమ్ముల గోవర్ధన్ రెడ్డి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు**



**పటాన్చెరు, వజ్రభారతి, మే08.:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆలయ నిర్వాహకులు, గ్రామ పురోహితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అమ్మవారి చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు.మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి కూడా పాల్గొన్నారు.అతిథులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు పొందారు. గ్రామ పెద్దలు, ముదిరాజ్ సంఘం సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.గ్రామస్తులు భక్తిశ్రద్ధలతోమహోత్సవాన్ని విజయవంతం చేశారు. వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా సాగాయి.

## దేవరకొండ ఉప్పాగు మున్సిపాలిటీ బోర్డు సమీపంలోచనిపోయి గేదె

**గేదెపురుగులు పట్టి దుర్వాసన వెదజల్లుతున్న పట్టించుకోని అధికారులు ప్రజా ప్రతినిధులు**

**నల్గొండ జిల్లా మే 08 (వజ్ర భారతి న్యూస్):** కొండమల్లేపల్లి నుండి జడ్చర్ల వెళ్ళు జాతీయ రహదారి ఉప్పాగు దగ్గరలో గేదె చనిపోయి రెండు రోజుల నుండి పురుగులు పడుతున్న సంబంధిత అధికారులకు పట్టింపు లేదా అక్కడ కుక్కలు మూగ జీవాలు పక్షులు అన్ని అక్కడ పురుగులు పడిన గేదెను తింటూ ఉన్నాయి దీనివలన ప్రజలకి దాన్ని తిని కుక్కలు ఏమైనా వైరస్సోకి ప్రజలను. కరిసే ప్రమాదం . లేకపోలేదు. విపరీతమైన ఉష్ణోగ్రత .ఉన్నందున. అక్కడ ఉన్న కాలేజీకి వెళ్లాల్సిన వారికి కూడా ఇబ్బందికరంగా మారిందని ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇప్పటికైనా దేవరకొండ మున్సిపాలిటీలో పరిధిలో వారైనా ఈ సమస్యను పరిష్కారం చేసి ప్రజలకి హాని కలిగె. ప్రమాదం ఉన్నందున . రహదారి గుండా వెళ్ళు వాహనదారులు ముక్కు మూసుకుని ఆ దుర్గంధవాసనతో బేజారవుతున్నారని ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ . తీసుకొని గేదెను అక్కడనుండి తొలగించేసి వాహనదారులకు ఎలాంటి దుర్వాసన ఇబ్బంది లేకుండా చూడాలని వాహనదారులు ప్రజలు కోరుకుంటున్నారు.





## ఈ-ఫైళ్ల పరిష్కారంలో అచ్చెన్నాయుడు నెంబర్ వన్


- పాలనలో సాంకేతికతను జోడిస్తున్న ఏపీ ప్రభుత్వం
- ఫైళ్ల క్లియరెన్స్‌లో వేగం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం
- అచ్చెన్నాయుడి పనితనాన్ని ప్రశంసించిన చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిపాలనలో సాంకేతికతను జోడించి, ఫైళ్ల క్లియరెన్స్‌లో వేగాన్ని పెంచడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఈ-ఫైళ్ల పరిష్కారంలో చూపిన చొరవ ఒక సరికొత్త రికార్డుకు దారితీసింది.గతంలో ఈ-ఫైళ్ల క్లియరెన్స్‌కు సగటున 5 గంటల సమయం పట్టేది. అయితే, మంత్రి అచ్చెన్నాయుడు తన శాఖకు సంబంధించిన ఫైళ్లను అత్యంత వేగంగా పరిశీలించి, ఆ సమయాన్ని 2 గంటల 49 నిమిషాలకు తగ్గించారు. పరిపాలనలో జాప్యాన్ని తగ్గించి, ప్రజలకు త్వరితగతిన సేవలు అందించడమే లక్ష్యంగా ఆయన పనిచేస్తున్న తీరును కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు.ప్రభుత్వ యంత్రాంగంలో ఈ-ఫైళ్ల విధానం అమలులోకి రావడం వల్ల ఫైళ్లు ఎక్కడ ఆగిపోయాయో ఎప్పటికప్పుడు పర్యవేక్షించే వీలుంటుంది. అచ్చెన్నాయుడు నాయకత్వంలో వ్యవసాయ శాఖ ఈ సాంకేతికతను సమర్థవంతంగా వాడుకుంటూ ముందంజలో ఉందని అధికారులు చెబుతున్నారు. రోజుల తరబడి పెండింగ్‌లో ఉండే ఫైళ్లు ఇప్పుడు గంటల వ్యవధిలోనే పరిష్కారం కావడం అనేది పాలనలో పారదర్శకతకు నిదర్శనం.ఒక మంత్రి స్థాయిలో ఫైళ్లు ఇంత వేగంగా క్లియర్ అవ్వడం వల్ల కింది స్థాయి అధికారులపై కూడా సానుకూల ప్రభావం పెరుగుతుంది. రైతులకు సంబంధించిన పథకాలు, రాయితీలు లేదా ఇతర అనుమతులు త్వరగా మంజూరు కావడానికి ఈ వేగం ఎంతగానో దోహదపడుతుంది.

## విజయ్ పార్టీకి అందుకే మద్దతిచ్చాం: కాంగ్రెస్ పార్టీ ఎంపీ

- టీవీకే మొదటి నుంచి బీజేపీకి వ్యతిరేకమన్న ఎంపీ
- స్థిరమైన ప్రభుత్వం, ఎన్డీయేను అధికారానికి దూరంగా ఉంచేందుకు మద్దతిచ్చామని వెల్లడి
- డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలు మరో ఎన్డీయే కూటమి అని విమర్శ

తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటు కోసం టీవీకేకు మద్దతు ఇస్తున్నందుకు తమ పార్టీపై విమర్శలు గుప్పిస్తున్న వారిపై కాంగ్రెస్ పార్టీ ఎంపీ మాణికం ఠాకూర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టీవీకే మొదటి నుంచి బీజేపీకి వ్యతిరేకమని, అందుకే తాము ఆ పార్టీకి అండగా నిలిచామని అన్నారు. స్థిరమైన ప్రభుత్వ ఏర్పాటు కోసం, ప్రజల తీర్పును గౌరవించేందుకు, దక్షిణాది రాష్ట్రంలో ఎన్డీయేను అధికారానికి దూరంగా ఉంచేందుకు టీవీకేకు మద్దతిచ్చామని తెలిపారు. ఫలితాలు వెలువడిన రోజు రాహుల్ గాంధీ స్టాలిన్‌కు, మమతా బెనర్జీకి ఫోన్ చేశారని చెప్పారు. బెంగాల్‌లో బీజేపీ 100 స్థానాలలో ఓటు చోరీకి పాల్పడిందని మమతా బెనర్జీ చేసిన ఆరోపణలను, రాహుల్ గాంధీ కూడా సమర్థించారని గుర్తు చేశారు. కానీ ఎన్డీయేకు వ్యతిరేకంగా తమిళనాడులో టీవీకేకు మద్దతివ్వాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. కానీ ఇప్పుడు మాత్రం డీఎంకే మీడియా కాంగ్రెస్ పార్టీపై బురద జల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. డీఎంకే, అన్నాడీఎంకే బీజేపీ ఆశీస్సులతోనే తమపై విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు.




## 'రాయలసీమ ఇక రాయల్ సీమ'.. సీఎం చంద్రబాబు ఆసక్తికర పోస్ట్

- ఏపీకి రానున్న ప్రముఖ బైక్ తయారీ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్
- తిరుపతి జిల్లా సత్యవేడులో రూ. 2,200 కోట్ల పెట్టుబడి
- 'రాయలసీమ ఇప్పుడు రాయల్ సీమ' అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్
- ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 5,000 మందికి ఉపాధి అవకాశాలు

ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ ఏపీలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. తిరుపతి జిల్లాలో సుమారు రూ. 2,200 కోట్ల వ్యయంతో మోటార్‌సైకిళ్ల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశం ఈ ప్రాజెక్టుకు ఆమోదముద్ర వేసింది.ఈ శుభవార్తను సీఎం చంద్రబాబు తనదైన శైలిలో సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. "రాయల్ ఎన్‌ఫీల్డ్ రాయలసీమలోకి దూసుకుపోతోంది! రాయలసీమ ఇప్పుడు రాయల్ సీమ" అనే క్యాప్షన్‌తో ఓ బుల్లెట్ బైక్ ఫొటోను ఆయన పంచుకున్నారు. ఈ ట్వీట్ కొద్దిసేపట్లోనే వైరల్‌గా మారింది.తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలోని వన్నెలూరు, రాళ్ళకుప్పం గ్రామాల్లో ఈ పరిశ్రమ కోసం ప్రభుత్వం 267 ఎకరాల భూమిని కేటాయించింది. రెండు దశల్లో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 5,000 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. మొదటి దశను 2029 నాటికి, రెండో దశను 2032 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

# రిటైర్డ్ డీజీపీ భార్య కేసు.. వెలుగులోకి షాకింగ్ విషయాలు



హైదరాబాద్: జూబ్లీహిల్స్‌లో రిటైర్డ్ డీజీపీ భార్య హత్య కేసులో పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. పని మనిషే హత్య చేసినట్లు అనుమానిస్తున్నామని.. నేపాలీ పని మనుషులతో అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సీపీ సజ్జనార్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మాజీ డీజీపీ భార్య తనూజాను రాత్రి రెండు గంటలకు దుండగులు హత్య చేశారన్నారు. నేపాలి గ్యాంగ్ పనిగా ప్రాథమికంగా తాము ఒక అంచనాకు వచ్చామన్న సజ్జనార్.. కొన్ని క్లూస్ లభించాయని.. ఆ క్లూస్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. "నేపాలి పని వాళ్ళ పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి. నేపాలి పని మనుషులు ఇంట్లో ఎవరూ లేనప్పుడు నేరాలకు పాల్పడతారు. రాత్రి మాజీ డీజీపీ ఇంట్లో లేనప్పుడు ఇంట్లో పని చేసే కల్పన అనే మహిళ మరికొందరితో కలిసి ఈ క్రైమ్ చేసింది. ఘటన సమయంలో తనూజ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్నారు. ఇంట్లో ఉన్న కల్పనతో బయట వ్యక్తులు కాంటాక్ట్ పెట్టుకొని ఈ క్రైమ్ చేశారు. నిందితులను అతి త్వరలో ఖచ్చితంగా పట్టుకుంటాం" అని సజ్జనార్ పేర్కొన్నారు. ఇంట్లో ఏడాది, రెండేళ్లు పనిచేసిన నేపాలి మనుషులపై కూడా నిఘా ఉండాలి. ఈ కేసును చాలా సీరియసగా తీసుకుంటున్నాం. చేతులు కట్టేసి నోట్లో గుడ్డలు కుక్కి ఆమెను ఈ గ్యాంగ్ హత్య చేసింది. మాజీ డిజీపి వాళ్ల మదర్ కోసం ఆమె హైదరాబాద్ వచ్చారు. ఇటీవల మరణించారు. అప్పటినుండి మృతురాలు తనూజ ఇక్కడే ఉంటుంది. ఎంత బంగారం నగదు పోయింది అన్న అంశాలపై ఆరా తీస్తున్నాము. నిందితులు బ్యాక్ గేట్ నుండి ఇంట్లోకి ప్రవేశించారు. క్రైమ్ అనంతరం వెనక నుండి పారిపోయారు" అని సజ్జనార్ వివరించారు.

## ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయి..

- అడ్డదారులు తొక్కొద్దు: యువతకు కొండా సురేఖ సూచన
- వరంగల్‌లో మెగా జాబ్ మేళా నిర్వహించిన ప్రభుత్వం
- యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దన్న కొండా సురేఖ
- ఎన్ని ప్రయత్నాలు విఫలమైనా ఉద్యోగ ప్రయత్నాలు ఆపొద్దన్న కడియం కావ్య



వరంగల్‌లోని కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ, ఎంపీ కడియం కావ్య చేసిన ప్రసంగాలు నిరుద్యోగులకు దిశానిర్దేశం చేశాయి. యువత ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసే మత్తుపదార్థాలకు బానిస కావొద్దని కొండా సురేఖ గట్టిగా హెచ్చరించారు. నేటి తరంలో సామాజిక మార్పులు వేగంగా వస్తున్నాయని, యువత నిబద్ధతతో పనిచేస్తూ తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని సూచించారు. కేవలం ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయని, అడ్డదారులు తొక్కొద్దని ఆమె హితవు పలికారు. ముఖ్యంగా ఉద్యోగ నియామకాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె ఈ సందర్భంగా ఆకాంక్షించారు. నిరుద్యోగ యువతలో ఉండే మానసిక ఒత్తిడిపై ఎంపీ కడియం కావ్య స్పందించారు. యువత ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా ఉండాలని, ప్రతిరోజూ మనలో మనం యుద్ధం చేసుకుంటూ మనల్ని మనం మెరుగుపరుచుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఎన్ని విఫలయత్నాలు ఎదురైనా ఉద్యోగ ప్రయత్నాలను ఆపకూడదని, కష్టపడితేనే జీవితంలో ఉన్నత స్థితికి చేరుకుంటారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. "మనం తప్పు చేయనంత కాలం ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు" అని మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు నిరుద్యోగుల్లో ధైర్యాన్ని నింపాయి. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా జరిగిన ఈ మెగా జాబ్ మేళాకు నిరుద్యోగులు భారీగా హాజరయ్యారు. కలెక్టర్ సత్యశారదదేవి, ఎమ్మెల్యే నాగరాజు మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్న ఈ కార్యక్రమం, వరంగల్ ప్రాంత యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో నిర్వహించారు.

## విశాఖలో 'గూగుల్' పక్కన ఉన్న స్థలాల కోసం పోటీ ఏర్పడింది: శ్రీభరత్

- రాష్ట్రంలో ఏ అభివృద్ధి పని జరిగినా క్రెడిట్ తీసుకోవడానికి వైసీపీ యత్నిస్తోందన్న శ్రీభరత్
- విశాఖ ఐటీ, పారిశ్రామిక హబ్‌గా మారుతోందని వెల్లడి
- డేటా సెంటర్లు కేవలం ప్రారంభం మాత్రమేనన్న ఎంపీ



రాష్ట్రాభివృద్ధికి వైసీపీ అడ్డుపడుతోందని, ఏదైనా అభివృద్ధి జరిగితే అది తామే చేశామంటూ క్రెడిట్ తీసుకోవడానికి ప్రయత్నిస్తోందని టీడీపీ ఎంపీ శ్రీభరత్ విమర్శించారు. అభివృద్ధి పనుల విషయంలో ఆ పార్టీ కుట్రలు పన్నుతోందని, గతంలో తాము చేసిన పనులే ఇప్పుడు జరుగుతున్నట్లు నాటకాలు ఆడుతోందని ఆయన ఆరోపించారు. పారదర్శకత లేని రాజకీయాల వల్ల రాష్ట్రానికి నష్టం జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.విశాఖపట్నం ఐటీ, పారిశ్రామిక హబ్‌గా మారుతోందని ఎంపీ ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం గూగుల్ వంటి దిగ్గజ సంస్థలు వస్తున్నాయని, వాటి సమీపంలోని స్థలాల కోసం మరికొన్ని అంతర్జాతీయ సంస్థలు పోటీ పడుతున్నాయని వెల్లడించారు. ఇప్పుడు వస్తున్న డేటా సెంటర్లు కేవలం ప్రారంభం మాత్రమేనని, భవిష్యత్తులో మరిన్ని భారీ పెట్టుబడులు రాబోతున్నాయని ఆయన పేర్కొన్నారు.భోగాపురం ఎయిర్‌పోర్టు పూర్తయితే రాష్ట్ర ఆదాయం గణనీయంగా పెరుగుతుందని, రెండు వైపులా రాకపోకలు సాగించే వెసులుబాటు ఉంటుందని తెలిపారు. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ కార్యరూపం దాలిస్తే మరిన్ని కొత్త రైళ్లను అడిగే అవకాశం ఉంటుందని, విశాఖ – బెంగళూరు మధ్య రోజువారీ సర్వీసుల కోసం ప్రయత్నిస్తున్నామని చెప్పారు. విశాఖపట్నం నుంచి తిరుపతికి వందే భారత్ రైలును మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరనున్నట్లు వెల్లడించారు.

## తెలంగాణ బీడీ కార్మికులకు గుడ్ న్యూస్.. పెరిగిన వేతనాలు

- వెయ్యి బీడీలకు రూ.6 చొప్పున పెంపునకు ఒప్పందం
- ప్రస్తుతం వెయ్యి బీడీలకు రూ.268.31 చెల్లింపు
- రాష్ట్రవ్యాప్తంగా 7 లక్షల మంది కార్మికులకు లబ్ధి
- ప్యాకర్లు, ఇతర సిబ్బంది జీతాల్లోనూ పెరుగుదల

తెలంగాణలోని లక్షలాది మంది బీడీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. బీడీ పరిశ్రమ యాజమాన్యాలు, కార్మిక సంఘాల మధ్య జరిగిన చర్చలు ఫలించడంతో కార్మికుల వేతనాలు పెరిగాయి. హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో ఈ మేరకు కొత్త వేతన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం 2028 ఏప్రిల్ 30 వరకు అమల్లో ఉంటుంది. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 7 లక్షల మంది కార్మికులు లబ్ధి పొందనున్నారు. తాజా ఒప్పందం ప్రకారం వెయ్యి బీడీలు చుడితే కార్మికులకు ఇచ్చే వేతనాన్ని రూ.6 మేర పెంచేందుకు యాజమాన్యాలు అంగీకరించాయి. ప్రస్తుతం వెయ్యి బీడీలకు రూ.268.31 చెల్లిస్తుండగా, పెంపు తర్వాత అది రూ.275.23కు చేరనుంది. జాతీయ సెలవులు, బోనస్ వంటివి కలుపుకొంటే వెయ్యి బీడీలపై మొత్తం రూ.6.92 (15.33%) పెరుగుదల ఉంటుందని కార్మిక సంఘాలు తెలిపాయి. తెలంగాణలో బీడీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న వారిలో 98 శాతం మంది మహిళలే కావడం గమనార్హం. ప్రధానంగా నిజామాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, సిద్ధిపేట, మెదక్, జనగాం జిల్లాల్లో ఈ పరిశ్రమ విస్తరించి ఉంది. నిజామాబాద్‌ను బీడీ పరిశ్రమకు కేంద్రంగా పరిగణిస్తారు. ప్రతి రెండేళ్లకోసారి కార్మిక సంఘాలు యాజమాన్యాలతో చర్చలు జరిపి వేతన ఒప్పందాలు చేసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. బీడీలు చుట్టే కార్మికులతో పాటు పరిశ్రమలో పనిచేసే ఇతర సిబ్బందికి కూడా ఈ ఒప్పందంలో లబ్ధి చేకూరింది. దాదాపు 12,000 నుంచి 14,000 మంది ఉండే ప్యాకర్లు, బట్టీవాలాలు, మునిమ్‌లు, ఇతర క్లర్కుల జీతాలను కూడా పెంచారు. బీడీ ప్యాకింగ్ కార్మికులకు నెలకు రూ.4,500, మిగిలిన ఉద్యోగులకు నెలకు రూ.2,200 చొప్పున వేతనం పెరగనుంది. ఈసారి కేవలం రూ.3 మేర మాత్రమే పెంపు ఉంటుందని మొదట భావించినప్పటికీ, చర్చల్లో యాజమాన్యాలను ఒప్పించి రూ.6 పెంపు సాధించామని కార్మిక సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేశారు.

## టీవీకే విజయం వెనుక జగన్ ఫొటో ఉందనే ప్రచారంపై సత్యకుమార్ విమర్శలు

- విజయ్‌ని గవర్నర్ ఇబ్బంది పెడుతున్నారనే ప్రచారంలో నిజం లేదన్న సత్యకుమార్
- జగన్ పాలనను ఏపీ ప్రజలే తిరస్కరించారని ఎద్దేవా
- రోజా ఎక్కడ ప్రచారం చేస్తే అక్కడ ఓటమి తప్పదని వ్యాఖ్య



తమిళనాడు రాజకీయ పరిణామాలపై ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తిరుపతి శ్రీతాతయ్యగుంట గంగమ్మ జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, గవర్నర్ వ్యవస్థపై స్పందించారు.తమిళనాడులో టీవీకే అధినేత విజయ్‌ని ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించే విషయంలో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ అనుసరిస్తున్న తీరుపై వస్తున్న విమర్శలను మంత్రి తిప్పికొట్టారు. గవర్నర్ విజయ్‌ని ఇబ్బంది పెడుతున్నారన్న ప్రచారంలో వాస్తవం లేదని, ఆయన పూర్తిగా రాజ్యాంగ నిబంధనలకు లోబడే నిర్ణయాలు తీసుకుంటారని స్పష్టం చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తులు నిబంధనల ప్రకారమే నడుచుకుంటారని ఆయన పునరుద్ఘాటించారు.తమిళనాడు ఎన్నికల్లో విజయ్ సాధించిన విజయం వెనుక జగన్ ఫొటో ఉందంటూ వైసీపీ సోషల్ మీడియా చేస్తున్న ప్రచారాన్ని మంత్రి హాస్యాస్పదంగా అభివర్ణించారు. సొంత రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ప్రజలే జగన్ పాలనను తిరస్కరించి 11 సీట్లకు పరిమితం చేశారని, అలాంటిది పొరుగు రాష్ట్రంలో ఆయన ప్రభావం ఉంటుందనుకోవడం భ్రమ అని ఎద్దేవా చేశారు. "బోర్డర్ దాటితే జగన్‌ను ఎవరైనా గుర్తుపడతారా?" అంటూ ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. తమిళనాడు ఎన్నికల్లో మాజీ మంత్రి రోజా డీఎంకే తరఫున ప్రచారం చేసిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆమె ఎక్కడ ప్రచారం చేస్తే అక్కడ ఓటమి ఖాయమని, డీఎంకే పరాజయం పాలవ్వడమే దీనికి నిదర్శనమని విమర్శించారు. ఏపీలో ప్రజలు బుద్ధి చెప్పినా వైసీపీ నేతలు ఇంకా తమ తీరు మార్చుకోలేదని ఆయన మండిపడ్డారు.

Printed, Published, Edited & Owned by PAMMI YEDUKONDALU, Published From Door No. 2-2-14, 13th Ward, Komaravaram Road, TANUKU -534 211 West Godavari Dt., A.P.,
Printed at SRI SATYA OFFSET PRINTERS, Venkatrama Theater Street, TADEPALLIGUDEM - 534 102, West Godavari Dt., A.P. Editor : PAMMI YEDUKONDALU